

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
గురువారం 19-02-2026 పేజీలు: 18


# సంద్రంలో సైనిక వైభవం
# అదుర్స్

2వ పేజీలో









- ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకల పరేడ్
- దేశ గౌరవానికి ప్రతీక ఫ్లీట్ రివ్యూ
- నౌకాదళ సత్తాను వీక్షించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంలు హాజరు
- అలరించిన ఫైర్, డ్రోన్ షోలు
- దేశ, విదేశీ ప్రతినిధుల ప్రశంసలు
- భారీగా తరలివచ్చిన ప్రజలు






## కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విశాఖ పర్యటన

6 లో




## పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

6వ పేజీలో



- ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన మసీదులు

## మధురవాడలో బడా బాబుల
# హలీం దందా...!!




6వ పేజీలో

- పేదోడికి ఒక న్యాయం.. పలుకుబడి ఉన్నవారికి మరో న్యాయమా?
- బడా వ్యాపారుల కొరకు చిరు వ్యాపారులను తొలగించిన జీవీఎంసీ
- జీవీఎంసీ ఏసీపీ కొనసాగుతున్న ఆరోపణలు

# సముద్రంలో సైనిక వైభవం అదుర్స్..

**- విశాఖ సాగర తీరంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ**

**- ఆకట్టుకున్న నౌకాదళ విన్యాసాలు**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**



భారత నావికాదళ చరిత్రలో నిలిచిపోయేలా బుధవారం ఉదయం విశాఖ సాగర తీరంలో ఐఎఫ్ఆర్ - 2026 వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. దేశాధినేత, సాయుధ దళాల సర్వసైన్యాధ్యక్షురాలు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ మహాసమీక్షలో పాల్గొని నౌకాదళ సత్తాను వీక్షించారు. ఆరు వరసల్లో బారులు తీరిన 71 యుద్ధ నౌకలు విశాఖ సముద్ర గర్భంలో అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించాయి. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతి ప్రయాణిస్తూ నౌకలపై బారులు తీరిన నేవీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రపతితో పాటు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, అడ్మిరల్ దినేష్ త్రిపాటి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్, తూర్పు నౌకాదళ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాలు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ, జర్మనీ, ఫిలిప్పీన్స్ తదితర దేశాల నుంచి కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలతో ప్రపంచ దేశాల సంగమం భారత నేవీ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ సమీక్ష సాగింది. ముఖ్యంగా రష్యా, ఆస్ట్రేలియా వంటి అగ్రదేశాలతో పాటు యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి మిత్రదేశాల నౌకలు కూడా ఈ పరేడ్‌లో పాలుపంచుకోవడం విశేషం. మిలాన్ విన్యాసాల్లో భాగంగా జరుగుతున్న ఈ ఐఎఫ్ఆర్, సముద్ర భద్రతలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ మెగా ఈవెంట్ ద్వారా విశాఖ నగరం మరోసారి అంతర్జాతీయ స్థాయి గుర్తింపును సాధించింది. విదేశాలనుంచి వచ్చిన మొత్తం 19 నౌకలు అలాగే భారత నేవీకి చెందిన మరో 45 నౌకలు, అదేవిధంగా 7 కోస్ట్ గార్డ్, మర్చంట్ నేవి, పరిశోధన నౌకలు మొత్తం 71 నౌకలు ఈ అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్షలో పాల్గొనడం గమనార్హం. అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్షలో భాగంగా సిటీ పరేడ్, నౌకాదళం విన్యాసాలు, ఫైర్ , డ్రోన్ షోలు చూపరు లను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## - దేశాల మధ్య ఉన్న ఐక్యత, గౌరవానికి చిహ్నం : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



'సముద్రాల ద్వారా ఐక్యత' అనే థీమ్‌తో జరిగిన ఈ వేడుక దేశాల మధ్య నమ్మకాన్ని, గౌరవాన్ని ప్రతిబింబిస్తోందని, వివిధ దేశాల నావికుల కలయిక ప్రపంచ ఐక్యతకు నిదర్శనమని ఈ సందర్భంగా రాష్ట్రపతి కొనియాడారు. ఈ కార్యక్రమం సముద్ర సంప్రదాయాల పట్ల దేశాల మధ్య ఉన్న ఐక్యత, గౌరవానికి చిహ్నమని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ దేశాల నౌకాదళాల సమిష్టి కృషి వల్ల సముద్ర మార్గాలు ప్రపంచాభివృద్ధికి, శ్రేయస్సుకు, మానవాళి సంక్షేమానికి కీలకమైన ద్వారాలుగా మారుతాయని రాష్ట్రపతి ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## - యుద్ధ నౌకల ప్రదర్శన..



అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ ఫ్లీట్ రివ్యూలో ఐ ఎన్ ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విశాఖపట్నం, ఐఎన్ఎస్ చెన్నై, ఐ ఎన్ ఎస్ మైసూర్, ఐఎన్ఎస్ ముంబై, ఐ ఎం ఎస్ రాణా, ఐఎన్ఎస్ రాణ్వీర్, ఐఎన్ఎస్ రణవిజయ్ వంటి అధునాతన నౌకలు, జలాంతర్గాములు సింధు కీర్తి, సింధుకేసరి వంటివి పాల్గొన్నాయి.

## - ఆకాశంలో విన్యాసాలు..



ఈ సందర్భంగా నిర్వహించిన ఆకాశ విన్యాసాలు అందరిని అబ్బురపరిచాయి. మిగ్ 29కె యుద్ధ విమానాలు, చేతక్ హెలికాప్టర్లు, పి-8ఐ సబ్మెరైన్ వ్యతిరేక విమానాలు, ఆకాశంలో కళ్లు చెదిరే విన్యాసాలు ప్రదర్శించాయి. ఈ విన్యాసాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు ఈ విన్యాసాలు చూసి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. కరతాళ ధ్వనులతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## - మళ్లీ పదేళ్ల తర్వాత..



ఈ 13వ ఫ్లీట్ రివ్యూ మూడవ అంతర్జాతీయ ఎడిషన్ విశాఖపట్నంలో పదేళ్ల తర్వాత మళ్ళీ జరగడం విశేషం. ఈ వేడుకల సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ వద్ద ఉన్న నౌకలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పదేళ్ల క్రితం నిర్వహించిన ఈ వేడుకలు అప్పుడు ప్రజలను మరింత ఆశ్చర్యానికి గురిచేసాయి. భారత నౌకాదళ శక్తిని ప్రపంచానికి తెలియజేశాయి. ప్రపంచంలోనే శక్తివంతమైన నావికదళాలలో భారత్ కూడా ముందు బస్సులో ఉన్నట్లు ప్రపంచానికి స్పష్టంగా తెలియజేయడం జరిగింది. నేడు విశాఖ వేదికగా జరిగిన ఈ కార్యక్రమం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగింది. విశాఖతో పాటు ఇతర జిల్లాల నుంచి అలాగే ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తరలి రావడం జరిగింది.

# మధురవాడలో బడా బాబుల హాలీం దందా..!!

**మధురవాడ, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ మధురవాడ జోన్ పరిధిలో నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. సామాన్యుడు రోడ్డు పక్కన బడ్డీ పెట్టుకుంటే ఆపరేషన్ 'ఆపరేషన్ 2.0' పేరుతో కనికరం లేకుండా తొలగించే అధికారులు,బడా బాబుల అక్రమ నిర్మాణాల విషయంలో మాత్రం కళ్లు మూసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాసులు ఇస్తే చాలు ఎలాంటి అక్రమాలకైనా ఒకే చెప్పేసి మధురవాడ జీవీఎంసీ పై నేడు విమర్శలకు అద్దం పడుతుంది. మధురవాడ ఉడా రోడ్డులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఎదురుగా.. రోడ్డును ఆనుకుని ఒక భారీ హాలీం దుకాణం వెలిసింది. దీనికి ఎటువంటి జీవీఎంసీ అనుమతులు లేవు,కనీసం ఫుడ్ లైసెన్స్ కూడా లేదని సమాచారం.ఫుట్‌పాత్‌ను పూర్తిగా ఆక్రమించి ఏర్పాటు చేసిన ఈదుకాణం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.అయినా అటు ట్రాఫిక్ పోలీసులు కానీ, జీవీఎంసీ సచివాలయ సెక్రటరీలు కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.నెల రోజుల క్రితమే ఇదే ప్రాంతంలో పొట్టకూటి కోసం చిన్న బడ్డీలు పెట్టుకున్న పేదవారిని రోడ్లపైకి ఈడ్చి, వారి సామాన్యులను తొలగించారు.కానీ ఇప్పుడు అదే స్థానంలో భారీ సెటప్‌తో వెలిసిన హాలీం దుకాణంపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్లు మారుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. జీవీఎంసీ ఏ.ఎం.హెచ్.ఓ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.?టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు



మండిపడుతున్నారు. జోనల్ ఏసీపీ శాస్త్రి అండదండలతోనే ఇలాంటి అక్రమ దుకాణాలు వెలుస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానిక సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీ తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేని నిర్మాణం జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు తక్షణమే స్పందించి,ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న ఈహలీం దుకాణాన్ని తొలగించాలని మధురవాడ వాసులు కోరుతున్నారు.


# మారికవలసలో యువకుడు ఉరి వేసుకుని మృతి..!

**మధురవాడ, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** మధురవాడ పి.ఎమ్.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీలో పీల శివ (19) అనే యువకుడు బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కాలనీలోని బ్లాక్ నంబర్ 88లో నివాసముంటున్న శివ, తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ నిర్వహిస్తున్నారు. మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రి కి తరలించారు.



# తీరంలో పోలీస్ పహారా

- బీచ్ రోడ్డులో కట్టుదిట్టమైన భద్రత
- మిలాన్‌కు భారీ బందోబస్తు
- భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించిన సీపీ శంఖబత్ర బాగ్చీ
- అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక





(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖ సాగర తీరం వేదికగా నిర్వహిస్తున్న ఫ్లీట్ రివ్యూ, మిలాన్ వంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పరంగా పూర్తిస్థాయిలో భారీ బందోబస్తు ఏర్పాట్లను విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఈ కార్యక్రమాల సందర్భంగా ఏ చిన్న సంఘటన చోటు చేసుకున్న వెంటనే స్పందించే విధంగా పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే పోలీసు పహారాలో విశాఖ బీచ్ రోడ్డు ఉంది. అంతర్జాతీయ స్థాయిలో విశాఖ వేదికగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగే విధంగా విశాఖ పోలీసులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను సన్నద్ధం చేశారు. ఇప్పటికే ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకున్నారు. బీచ్ పరిస్థితి ప్రాంతాలలో పూర్తిస్థాయిలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 19వ తేదీ గురువారం నాడు నిర్వహించనున్న మిలాన్ కార్యక్రమం సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను సిపి స్వయంగా పరిశీలించారు. ఉన్నత అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం కమాండ్ అండ్ కంట్రోల్ ను సందర్శించి సీసీటీవీ నిఘాను, బాడీ వార్న్ కెమెరాస్ నిఘాను , ట్రాఫిక్ , ఈ-పాత్ యాప్ ,యూ.హెచ్.ఎఫ్, డ్రోన్లు, సెక్యూరిటీ, సోషల్ మీడియాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక డెస్కున్నింటినీ పరిశీలించారు. రిహార్సల్స్ ముగిసిన అనంతరం ముఖ్య కూడళ్లను పరిశీలించి ట్రాఫిక్ అంతరాయలు లేకుండా పలు చర్యలకు అదేశాలను జారీ చేశారు. పార్క్ హోటల్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ మధ్య నిర్వహించిన ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ యొక్క రిహార్సల్స్ కు చేపట్టిన పటిష్ట పోలీసు బందొబస్తూ చర్యలను, ట్రాఫిక్ నిర్వహిస్తున్న తీరును ఆయా ముఖ్య కూడళ్లకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. అలాగే హోల్డింగ్ పాయింట్స్, కట్ ఆఫ్ పాయింట్స్, బీచ్ ఎంక్లోజర్స్, పార్కింగ్ ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. గతంలో విశాఖలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సదస్సులు, సమావేశాలు వివిధ కార్యక్రమాల విజయవంతంలో విశాఖ పోలీసుల పాత్ర ఎంతో కీలకమైంది.ఎటువంటి కార్యక్రమం అయినా సరే విశాఖ పోలీసులు విజయవంతంగా నిర్వహిస్తారనే గుర్తింపు ఉంది. మరోసారి విశాఖ సాగర తీరంలో వరుసగా మూడు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండటంతో విశాఖ పోలీసులకు సవాల్ గా మారింది. అయినప్పటికీ కూడా సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి నేతృత్వంలో పగడ్బందీ భద్రత చర్యలు చేపట్టడం, సున్నిత ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయడం, ఏ సంఘటన జరిగిన వెంటనే అప్రమత్తమయ్యే విధంగా పోలీసులు ఉండటం, పూర్తిస్థాయిలో పోలీసు గస్తీ ఏర్పాటు చేయడం, అనుమానితులను ప్రశ్నించడం, డ్రోన్ లతో నిఘా ఉంచడం వంటి వాటి ద్వారా విశాఖ పోలీసుల విధులపై మరింత గౌరవం పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా విశాఖ పోలీసుల సమర్థవంతమైన పనితీరును ప్రశంసించడం జరిగింది. ఇప్పుడు తమ ముందు ఉన్న పెద్ద టాస్క్ ను అదిగమించేందుకు పోలీసులు సన్నద్ధంగా ఉన్నారు.

### - నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి

విశాఖలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న మిలాన్ వంటి కార్యక్రమాల నిర్వహణలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. నగరాన్ని సురక్షితంగా ఉంచడంలో ప్రజలు, పర్యాటకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఏదైనా అసాధారణ పరిస్థితులు లేదా భద్రతాపరమైన ముప్పులు గమనించినట్లయితే, వెంటనే సిపిని నేరుగా 79950 95799 నంబరు ద్వారా సంప్రదించాలని తెలియజేశారు.

## ఐటి అధికారిపై సిబిఐ కేసు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విశాఖ శాఖ ఆదాయపు పన్ను శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్న అమృత్ కుమార్‌పై అవినీతి కేసు నమోదు చేసింది. ఆదాయపు పన్ను కేసులో అనుకూలంగా . వ్యవహరించేందుకు భారీ లంచం డిమాండ్ చేసినట్లు ఈయన పై ఆరోపణలు ఉన్నాయి. సీబీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఐటీ శాఖ యూనిట్ (1) దర్యాప్తు విభాగంలో పనిచేస్తున్న అమృత్ కుమార్ ఒక అసెస్సీ అయిన నెరెల్ల వెంకట రాజేష్ తన సొసైటీ నిధులైన రూ.2 కోట్లను వ్యక్తిగత ఖాతాకు మళ్లించిన విషయం గుర్తించారు. ఆ సొసైటీకి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్న్‌లో సవరణలు చేయాలని సూచించిన అనంతరం, కేసులో అనుకూలంగా వ్యవహరించేందుకు మొదట రూ.20 లక్షలు డిమాండ్ చేసి, అనంతరం దాన్ని రూ.14 లక్షలకు తగ్గించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రతినిధి నెరెల్ల వెంకట రాజేష్, చార్టర్డ్ అకౌంటెంట్ గ్రంధి శరత్ కుమార్ మధ్యవర్తిత్వం చేసినట్లు సీబీఐ గుర్తించింది. రాజేష్ నుంచి డబ్బులు సేకరించి ఐటీ అధికారికి అందజేయడానికి శరత్ కుమార్ ఒప్పందం కుదిర్చినట్లు సిబిఐ వెల్లడించింది.ఫ్రిబవరి 5న నర్సీపట్నంలో రాజేష్, శరత్ కుమార్‌లను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. అమృత్ కుమార్‌తో పాటు మరో ఇద్దరిపై కూడా కేసు నమోదు చేశారు. అదనంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముగ్గురిపై భారత న్యాయసంహిత--2023 సెక్షన్ 61(2)తో పాటు ప్రివేన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ లోని సెక్షన్ 7, 8 కింద కేసులు నమోదు చేసినట్లు కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని సీబీఐ అధికారులు తెలిపారు.

## 10 లక్షల రూపాయలతో సిసి రోడ్లు పనులకు శంకుస్థాపనలు..



**అనందపురం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రెండు చోట్ల స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి బ్రిడ్జి నిర్మాణం, అలాగే ఎన్ఆర్ఈజీఎస్ లో భాగంగా సుమారు పది లక్షల రూపాయలతో సిమెంట్ రహదారి, సైడ్ కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీ పరిధిలో పనులు యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి కోరాడ అచ్యుత రాంబాబు, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, బశీటుపల్లి గోవిందరావు, కోన శ్రీనివాసరావు, మీసాల శంకర్రావు,మీసాల అప్పలరాజు, దొంతల అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ చందక అప్పలరాజు, వెన్నీ అప్పలరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్వార్టర్ ఫైనల్‌కు ఆంధ్ర మహిళ టీమ్..

### - గువాహటిలో జమ్మూ కాశ్మీర్‌పై విజయం - గ్రూప్ డి లో అగ్రస్థానం



**విశాఖ స్పోర్ట్స్,** మేజర్ న్యూస్ ఆంధ్ర సీనియర్ మహిళల క్రికెట్ జట్టు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీనియర్ మహిళల ఏకదిన పోటీల్లో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. గువాహటిలో బుధవారం జమ్మూ కాశ్మీర్ జట్టుపై ఉత్కంఠభరిత పోరులో విజయం సాధించి తదుపరి దశకు దూసుకెళ్లింది. గ్రూప్ "డి" నుంచి అగ్రస్థానంలో నిలిచిన ఆంధ్ర జట్టు, ముంబై, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, ఝార్ఖండ్, జమ్మూ కాశ్మీర్, గుజరాత్ వంటి బలమైన జట్లతో జరిగిన లీగ్ పోటీల్లో నాలుగు విజయాలు నమోదు చేసి తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. ఆంధ్ర జట్టు ఫిబ్రవరి 23న చండీగఢ్‌లో రాజస్థాన్ జట్టుతో క్వార్టర్ ఫైనల్ పోటీలో తలపడనుంది. జట్టు నాయకురాలు అంజలి సర్వాని సమర్థ నాయకత్వంలో ఆటగాళ్లు అసాధారణ ప్రతిభ, దృఢసంకల్పాన్ని ప్రదర్శించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జట్టుకు నిరంతర మద్దతు అందించి ఈ విజయానికి బలమైన పునాది వేసింది. ఈ సంవత్సరం ఆంధ్ర క్రికెట్‌కు చారిత్రక మైలురాయిగా నిలుస్తోంది. వివిధ వయో విభాగాల జట్లు కూడా తొలిదశను దాటి నాకౌట్ దశకు చేరుకోవడం అసోసియేషన్ అభివృద్ధి కృషికి నిదర్శనంగా నిలుస్తోంది.




# అనకాపల్లి జిల్లా

## విలువలతో కూడిన రాజకీయాలు కామ్రేడ్ గోవిందరావు సొంతం

-వర్ధంతి సభలో వక్తల వెల్లడి



**అనకాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:** నీతి నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయాలు చేసిన కామ్రేడ్ గోవిందరావు జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన 13వ వర్ధంతిలో పాల్గొన్న వ్యక్తులు పిలుపునిచ్చారు. బుధవారం అనకాపల్లి నెహ్రూ చౌక్ లోని స్వర్గీయ గోవిందరావు విగ్రహానికి సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి తాకాసి వెంకటేశ్వరరావు, వై ఎన్ భద్రం పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధునిగా, జైలు జీవితం గడిపి, రైతుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీని ఉమ్మడి విశాఖ జిల్లాలో నెలకొల్పి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల్లో మమేకమైన గోవిందరావును అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఒక్క పైసా ఖర్చు చేయకుండా ఎన్నుకున్నారన్నారు. ఆనాటి అసెంబ్లీలో మంత్రుల అవినీతి బాగోతాన్ని బట్ట బయలు చేసిన చరిత్ర గోవిందరావుది అన్నారు. పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి గృహ నిర్మాణం గావించారని, వేలాది ఎకరాల బంజరు భూములను వ్యవసాయ కూలీలకు పంపిణీ చేయించారన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పనిచేశారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. రైవాడ నీటి కోసం, నల్ల బెల్లం ఆంక్షలు ఎత్తివేయాలని పోరాడరన్నారు. పోలవరం ప్రాజెక్టు సాధన కోసం తన తుది శ్వాస విడిచే వరకు పోరాటం కొనసాగించినందునే రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. అవినీతి రహిత రాజకీయాలు చేసిన ఆయన జీవితం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు, కరణం మాణిక్యాలరావు, నాయుడు మల్లికార్జున్ రావు, కొమ్మనాపల్లి వెంకటరమణ, చిన్ని, మల్లి బాబు, రావాడ వెంకటరమణ, మత్తుర్తి సూరిబాబు, కే ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:** జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పలక రవి ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ జన్మదిన సందర్భంగా బుధవారం పట్టణంలోని లెప్పర్స్ కాలనీలో400 కుటుంబాల మహిళలకు చీరలు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ విజయ్ నాయుడులను విజయరామరాజుపేట గ్రామ పెద్దలు వినాయక మందిరంలో పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పేద మహిళలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కర్రి రామకృష్ణ, బొద్దేడ నాగేశ్వరరావు, పోలవరపు త్రినాథ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 24, 25, 26 తేదీల్లో శాసనసభ్యులు క్రీడా పోటీలు

**నర్సీపట్నం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్::** శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), మండలి సభ్యులకు (ఎమ్మెల్సీలు) నిర్వహించనున్న ప్రత్యేక క్రీడా పోటీలను ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరపాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నిరంతరం రాజకీయ ఒత్తిళ్లలో ఉండే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని పంచేలా ఈ క్రీడోత్సవం ఉండాలని, ఏర్పాట్లు పక్కాగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్రీడల ఎంపిక, విజేతలకు అందించే ట్రోఫీలు, మరియు వారికి అందించే ప్రత్యేక క్రీడా దుస్తుల (జెర్సీల)పై లోతుగా చర్చించారు. పరుగు పందెం, వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, క్రికెట్, టెన్నికాయిట్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, షాట్ పుట్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, పికిల్ బాల్ వంటి క్రీడలను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.



వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపైనా దృష్టి సారించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు గణబాబు, కాల్వ శ్రీనివాస్, ఆదిరెడ్డి శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, సాప్ చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. క్రీడల నిర్వహణ విజయవంతం చేయడానికి వారు పలు సూచనలు చేశారు.

## అయితంపూడి అంగనవాడి భవనం

## రూ.7 లక్షల జిల్లా పరిషత్ నిధుల తో ఆధునికరణ



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:-** మండలంలో అయితంపూడి గ్రామంలో రూ. 7లక్షల జిల్లా పరిషత్ నిధుల తో అంగనవాడి భవనం ఆధునికరణం చేశారు. స్థానిక జడ్పిటిసి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు ఈ నిధులు మంజూరు చేశారు. ఈ పనులు పూర్తి చేయడంతో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు అధ్యక్షతన బుధవారం జడ్పిటిసి దొండా రాంబాబు ప్రారంభించారు. అనంతరం అంగనవాడి ప్రాంగణంలో జడ్పిటిసి దొండా రాంబాబు మాట్లాడుతూ గతంలో అంగన్వాడి టీచర్ ముచ్చకర్ల అమ్మాజీ మరియు స్థానిక ప్రజలు అభ్యర్థన మేరకు ఈ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇదే తరహాలో మండలంలో ఎన్నో అభివృద్ధి పనులకి జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేశామని అన్నారు. భవిష్యత్తులో అయితంపూడి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గ్రామంలో వార్డు మెంబర్ ముచ్చకర్ల వరలక్ష్మి పురిటి స్థానం చేసి చంటి పిల్లతో నెలరోజుల పాటు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతూ సురక్షంగా ఇంటికి వచ్చిన తర్వాత వార్డు మెంబర్ ను జడ్పిటిసి దొండా రాంబాబు పరామర్శించి ఆరోగ్య యోగసేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మరిసా సోమలమ్మ కుమార్తె వికలాంగురాలైన మరిసా నాగమణి గతంలో ఉన్న పెన్షన్ సదరం సర్టిఫికేట్ లేకపోవడంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆ సదరన్ సర్టిఫికెట్ పూర్తి కావడంతో స్థానిక నాయకులు తో కలిసి జెడ్పిటిసి దొండా రాంబాబు చేతుల మీదుగా మరిసా సోమలమ్మకు అందజేశారు. ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. అలాగే స్థానిక ఎస్సీ కాలనీలో వినాయకుని గుడి ఆధునీకరణ జరుగుతున్న సందర్భంగా ఆ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు, వైస్ ఎంపీపీ గొంప చినబాబు, కేపీ అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, కొన్నెంపూడి సర్పంచ్ ఆది సత్యనారాయణ, గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షులు ముచ్చకర్ల రాజు నాయుడు, ముచ్చకర్ల పోతురాజు, ముచ్చకర్ల వెంకట్రావు, అయితిరెడ్డి రమణ, అయితిరెడ్డి శ్రీను, పిల్ల అప్పలనాయుడు, పోతల రాజబాబు, అయితిరెడ్డి శంకర్రావు, సుంకర రవి, ముచ్చకర్ల మహేష్, బుచ్చయ్యపేట వైసిపి యూత్ అధ్యక్షులు గాడి శ్రీను, మరియు గ్రామంలో ఉన్న పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసు సర్పంచ్, భర్త పరార్



**గొలుగొండ ఫిబ్రవరి 18 :మేజర్ న్యూస్:** గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై కేసు నమోదు కావడంతో సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి మరియు ఆమె భర్త రామకృష్ణ నాయుడు (జగన్) గత 15 రోజులుగా గ్రామాన్ని విడిచి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన గొలుగొండ మండలం పరిధిలో చోటుచేసుకుంది. గ్రామ పంచాయతీ శివారు గ్రామం జమ్మదేవిపేట గ్రామం లో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సంబంధించి రూ. 1.52 లక్షల పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. గ్రామస్థులు స్వయంగా చందాలు వేసుకుని నిర్మించుకున్న కమ్యూనిటీ భవనాన్ని తమ నిర్మాణంగా చూపిస్తూ రికార్డులు తయారు చేసి నిధులు కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మంచి పరిపాలన అందిస్తారని ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకున్నప్పటికీ, గ్రామ ప్రజలు చెల్లించిన ఇంటి పనుల నిధులను జనరల్ ఫండ్ నుంచి దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సర్పంచ్‌కు చెక్కు పవర్ రద్దు చేయగా, దుర్వినియోగం చేసిన నిధులను తిరిగి జమ చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు చెల్లించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సర్పంచ్ ఇంటికి వెళ్లిన పోలీసులు, ఇద్దరు చిన్న పిల్లలను ఇంటి వద్ద వదిలిపెట్టి దంపతులు పరారైనట్లు వెల్లడించారు. వారిని పట్టుకునేందుకు పరిసర ప్రాంతాలతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. గ్రామస్థుల ఫిర్యాదుతో ప్రారంభమైన ఈ వ్యవహారం ప్రస్తుతం పోలీసు దర్యాప్తులో కొనసాగుతోంది.






# నిర్లక్ష్యం నీడలో....రక్తనిధి కేంద్రం

## పూర్తై రెండేళ్ళైన ప్రారంభం కాలేదు

**చీపురుపల్లి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించాల్సిన రక్తనిధి కేంద్రం నిర్లక్ష్యం నీడలో ఉంది. భవన నిర్మాణం పూర్తి చేసి రెండేళ్లు అయినా ప్రారంభోత్సవానికి మోక్షం కలగలేదు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అనుకొని అరబిందో ఫార్మా కంపెనీ సిఆర్ఎస్ నిధులు సుమారు రూ.90 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం పూర్తి చేశారు. అయితే భవన నిర్మాణం కోసం ఆలోచన చేశారే తప్పితే రక్తనిధి కేంద్రంకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో శ్రద్ధ చూపించలేకపోయారు. రక్తనిధి కేంద్రంకు వచ్చేవారికి తాగు నీరు, వాడుక నీరు, మరుగుదొడ్లు నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులు ముందుగా ఆలోచన చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. భవనానికి అవసరమైన ప్రహరీ కూడా నిర్మించలేదు. వైసీపీ ప్రభుత్వం హయంలో మంజూరు అయి పనులకు శంకుస్థాపన చేశారు. భవనం పూర్తై, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంకు మోక్షం కలగలేదు. ప్రాంతీయ ఆసుపత్రి సమీపంలో నియోజకవర్గం కేంద్రంలో రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రం ఉంటే రోగులకు ఎంతో మేలు జరుగుతుందన్న ఆలోచనతో ఏర్పాటు చేసిన రక్తనిధి కేంద్రం ప్రారంభోత్సవం పట్ల నిర్లక్ష్యం చూపడంపై స్థానికుల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే భవనంలో ఉన్న సాంకేతిక సామాగ్రి ఏ విధంగా ఉన్నాయో అధికారులకే తెలియాలి. రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రం మంజూరు చేసి రెండేళ్లు అయినా ఇప్పటికీ అందుకు సంబంధించిన లైసెన్స్ రాకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. భవనంలోని సామాగ్రి చెదలు పట్టి పాడవకుముందే ప్రారంభోత్సవం చెయ్యాలని స్థానికులు కోరుతున్నారు.

**త్వరలో ప్రారంభిస్తాం :** రక్తనిధి కేంద్రంకు రావాల్సిన లైసెన్స్ ఇంకా మంజూరు కాలేదని, ఇప్పటికి ఔషధ నియంత్రణ అధికారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కె ఆర్ డి ప్రసాదరావు తెలిపారు. ఇంకా విజయవాడ, ఢిల్లీ స్థాయి అధికారుల పర్యవేక్షణ జరగాల్సి ఉందన్నారు. త్వరిత గతిన కేంద్రం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# యువతకు రాజకీయ భాగస్వామ్యంపై ఎమ్మెల్యే మాధవి ప్రశంసల జల్లు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్ సవర్ణ చట్టంలో ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ యువత రాజకీయ భాగస్వామ్యం పై తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రశంసల జల్లు కురిపించారు. పంచాయతీరాజ్ శాఖ సవరణ 2026 బిల్లును ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టగా బిల్లును శాసనసభలో ఆమోదించారు. ఈ బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా యువత రాజకీయాల్లో మరింత భాగస్వామ్యం పెరుగుతుందన్న ఆశాభావాన్ని శాసనసభలో ఎమ్మెల్యే మాధవి ప్రశంసల జల్లు కురిపించారు. పంచాయతీరాజ్ సవర్ణ చట్టం బిల్లు ద్వారా గతంలో ఏడాదికి జనవరి 1 నాటికి యువత కొత్తగా ఓట్లను నమోదు చేసుకునే అవకాశం ఉండేది. పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ సవరణ చట్టం బిల్లు ద్వారా జనవరి 1, ఏప్రిల్1, జూలై1, అక్టోబర్ 1 ఏడాదికి నాలుగు సార్లు కొత్తగా ఓట్లను నమోదు చేసుకునే అవకాశం యువతకు దక్కడం ద్వారా యువతను రాజకీయ పరిణితి మరింత పెరిగి పల్లెల అభివృద్ధికి దోహదం పడుతుందన్న ఆశాభావాన్ని శాసనసభలో ఎమ్మెల్యే మాధవి పంచాయతీరాజ్ చట్ట సవరణను సమర్థించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి : ఒకరికి గాయాలు



**తెర్లాం, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూ నాయ వలస గ్రామ కొండ పొలమ్మ గుడి సమీపంలో మంగళ వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఎస్సై సాగర్ బాబు కథనం మేరకు జన్నివలస గ్రామానికి చెందిన చప్ప అప్పల స్వామి (56) బొడ్డు సీతన్నలు టి.వి.ఎస్ యక్సిల్ మోపెడ్‌పై అర్.ఆర్.రోడ్డుపైన వెళుతుండగా కూనాయవలస రోడ్డు దగ్గర ఉన్నగుడి దగ్గరకు వస్తున్న సమయములోవెనకనుంచి వచ్చిన లారీ ఢీ కొట్టడంతో మోపెడ్ పై వెనుక కూర్చున్న చప్ప అప్పలస్వామి అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవింగ్ చేస్తున్న బొడ్డు సేతన్నకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలు తగిలిన అతనిని బాడంగి సి.హెచ్.సి.ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జరిగిన సంఘటనపై న మృతిని కుమారుడు గంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాగర్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుషిణి స్మశాన వాటిక ఆక్రమణ పరిశీలన

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** మండలంలోని గుషిణి స్మశాన వాటిక ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ జగన్నాథం బుధవారం పరిశీలించారు. సర్వే నెంబరు 79/1 లో 70 సెంట్లు భూమిలో 40 సెంట్లు భూమి ఆక్రమణ గురైనట్లు డిప్యూటీ ఎంపీడీఓ గుర్తించారు. దీంతో ఆయన మండల సర్వేను సంప్రదించగా స్మశాన వాటిక ఆక్రమణ గురి కాలేదని బదులిచ్చారు. పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి కె రాంజీ, దళిత నాయకులు కనిగిరి శ్రీనువాసరావు పాల్గొన్నారు.

**ఆక్రమణలు నిగ్గుతేల్చాలి :** గుషిణి స్మశాన వాటిక ఆక్రమణపై అమరావతిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ ఎంపీడీఓ పరిశీలించారని దళిత నాయకులు కనిగిరి శ్రీనువాసరావు చెప్పారు. 40 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని చెప్పినా మండల సర్వేయర్ లేదని చెప్పడం దారుణమని, స్మశాన వాటికను సమగ్ర సర్వే చేసి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.



### లక్ష్యాల సాధనలో అలసత్వం ప్రదర్శించిన

# ఎఫ్ఏఎస్‌లకు మెమోలు



**బాడంగి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై ఎంపీడీవో ఎస్. రామకృష్ణ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో వేతన శ్రామికులకు సమృద్ధిగా పనులు కల్పించాలని ఆదేశించారు.మండలంలో ఇప్పటివరకు 384 కుటుంబాలకు 100 రోజుల ఉపాధి లక్ష్యం పూర్తయిందని, మిగిలిన అర్హులైన కుటుంబాలకు కూడా త్వరితగతిన 100 రోజుల ఉపాధి కల్పించాలని ఎఫ్ఏఎస్‌లకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. 100 రోజుల ఉపాధి ప్రగతిలో జీరో లేదా తక్కువ స్థాయిలో ఉన్న ఆకులకట్ట, కోటిపల్లి, గజరాయునివలస, పెద్దపల్లి, పినపెంకి గ్రామాల ఎఫ్ఏఎస్‌లకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రగతిలో వెనుకబడిన వారు ఈ వారం లోపల లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్లాంటేషన్, కాటిల్ షెడ్స్, పంచాయతీరాజ్ బిల్లులకు సంబంధించిన వివరాలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బోధనలు నిర్వహించడంతో పాటు, ఈకేవైసీ ప్రక్రియను 100 శాతం పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీవో కె. సాయిరామ్, జేఈ ఎ. హరినారాయణ, టీఏలు, సీసీలు, బీఎఫ్‌టీలతో పాటు ఎఫ్ఏఎస్‌లు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం

– "కిమిడి రామ్ మల్లిక్ నాయుడు"



**గుర్ల, ఫిబ్రవరి18, మేజర్ న్యూస్ :** ఈ రాష్ట్రంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని నియోజవర్గం ఎమ్మెల్యే కలావెంకట్రావు తనయుడు రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు అన్నారు.బుధవారం మండలంలోని మండల నేతలతో ఆయన పర్యటించి రసిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను పంపిణీ చేశారు. ఆనందపురం గ్రామానికి చెందిన చిట్టి సత్యం కుటుంబానికి మంజూరైన 58,550 రూపాయలు చెక్కును,అలాగే పెద బంటుపల్లి గ్రామానికి చెందిన మజ్జి సత్యనారాయణ కుమారుడు కుషాల్ నందన్ కు మంజూరైన 1,18,013 రూపాయలు విలువైన చెక్కును రామ్ మల్లిక్ నాయుడు బాధితి కుటుంబ సభ్యులకు ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా రామ్ మాలిక్ నాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమపాలన ఈ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం మరియు నాయకత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు రామ్ మాలిక్ నాయుడుకు ముందు ఆవేదనకు లోనై తాము ఎల్లప్పుడూ మీకు రుణ పడి ఉంటామని కృతజ్ఞత తెలిపారు.మండల పార్టీ నేతలు రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు,తెట్టంగి పిఎ సిఎస్ చైర్మన్ తిరుమల రాజు కిరణ్ కుమార్, చనమల్ల మహేష్, తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

**- ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన మసీదులు**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభం మైంది. బుధవారం సాయంత్రం రంజాన్ చాంద్ (నెల వంక) తో బుధవారం రాత్రి నుంచి ప్రత్యేక తరావి నమాజ్ లు ఆచరించారు.గురువారం వేకువ జామున నుంచి రంజాన్ సెహరి ఆచరించ నున్నారు.ఈ మేరకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా లో వున్న అన్ని మసీదులు ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబయ్యాయి. నెలరోజులపాటు ఈ దీక్షలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాటిస్తారు. సమత, మమతల సమ్మిళితాన్ని చాటిచెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించడం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. బుధవారం సాయంత్రం నెల వంక దర్శనంతో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ పండుగను జరుపుకోనున్నారు.. ప్రపంచంలోని ముస్లింలు అతి పవిత్రంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ రంజాన్ వేడుక. నెలవంక దర్శనంతో దీక్షలు చేపట్టి తిరిగి నెలవంక దర్శనంతో దీక్షను విరమిస్తారు. నెలరోజుల ఉపవాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం కావడంతో ఏడాదిలో ఈ నెలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఈ మాసంలో వచ్చే ఒక రాత్రి వేయి నెలల కంటే శ్రేష్ఠమైనదిగా భావిస్తారు. రంజాన్ మాసం అంటే ఇది బాహ్య సౌందర్యాలకు తావివ్వక, ఆత్మ సౌందర్యానికి పట్టం కట్టే అరుదైన పండుగ. ఒక మహత్తరమైన వేడుక. ఎదనిండా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే సంతోషాల పండగ. సంబరాల వేదిక. వ్యక్తిని అతని వ్యక్తిత్వాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దే కఠినతరమైన ఆధ్యాత్మిక మార్గం. నెల రోజులపాటు ఉపవాసం ఉన్న వారిలో సప్త వ్యసనాలను తొలగించి ఇతరుల పట్ల దయ, కరుణ, ప్రేమ, వాత్సల్యాలను పెంపొందిస్తాయని నమ్ముతారు. సాధారణ వ్యక్తి జీవితాన్ని సమాజానికి ఉపయోగపడే సద్గుణాలను నింపి సోదర భావాన్ని కలిగిస్తుంది. ఇదే ఇస్లాం మూల సూత్రాల్లో ప్రధానమైన లక్ష్యం. నెలరోజుల పాటు ఉపవాసం ఉండేవారు కఠోరమైన దీక్షతో దీక్షలను చేపడతారు. చెడు మాట్లాడటం, చెడు వినటం, ఇతరులను దూషించటం, వంటి పనులు చేయకూడదు. ప్రతి రోజూ ఐదుపూటల నమాజ్ చేయటంతో పాటు రాత్రి వేళల్లో తరావీహ నమాజ్ తప్పనిసరిగా పాటిస్తారు. ఈ నెలలో చేసే నమాజులకు, పవిత్ర కార్యాలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని పవిత్ర ఖురాన్ పేర్కొంటోంది. ప్రతి ముస్లిం విధిగా రంజాన్ ఉపవాస దీక్షలు పాటించాలని పేర్కొంటున్నారు. తప్పనిసరి అయితే తప్ప దీక్షను విరమించ కూడదని ఖురాన్ పేర్కొంటోంది. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండేవారికి సమాజ సేవ పట్ల అంకితభావం, నిరుపేదల పట్ల సేవ చేయాలనే సంకల్పం, సన్మార్గంలో నడిచే ఒక అద్భుత అవకాశం ఈ ఉపవాసాల దీక్షల వల్ల కలుగుతుందని చెబుతారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల ప్రారంభ సందర్భంగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా లో వున్న వివిధ మసీదులు విద్యుత్ దీపాలతో అలంకరించి అందంగా ముస్తాబుచేశారు.

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విశాఖ పర్యటన

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గురువారం విశాఖపట్నంలో పర్యటించనున్నారు. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నౌకాదళ విన్యాసాల కార్యక్రమం "మిలాన్--2026" ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి నౌకాదళ ఉన్నతాధికారులతో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం నౌకాదళ స్థావరంలోని సముద్రిక ఆడిటోరియంలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై దేశీయ, విదేశీ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పర్యటన అనంతరం అదే రోజు ఆయన ఢిల్లీకి తిరిగి పయనం అవుతారు

## విజయవాడకు నైట్ రైడర్ సర్వీస్ ప్రారంభం

**- ఏ.సి బస్సుల టైమింగ్స్‌లో మార్పులు**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఏపీఎస్‌ఆర్టీసీ) ప్రయాణికులకు శుభవార్త తెలియజేసింది. విశాఖపట్నం డిపో ఆధ్వర్యంలో విశాఖపట్నం నుండి విజయవాడకు కొత్తగా నైట్ రైడర్ (ఏసీ సీటర్ కమ్ స్లీపర్ ) సర్వీస్‌ను ప్రారంభించింది. రాత్రి ప్రయాణం చేసే వారికి మరింత సౌకర్యం, భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ నైట్ రైడర్ సర్వీస్ ప్రతిరోజూ రాత్రి 9:30 గంటలకు (21:30 ప్రతీం) విశాఖపట్నం నుండి బయలుదేరి విజయవాడకు చేరుకుంటుంది. సీటర్‌తో పాటు స్లీపర్ సౌకర్యం ఉండటం ఈ సర్వీస్ ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఇదే సందర్భంగా విశాఖపట్నం డిపో నుండి నడిచే ఏసీ బస్సుల టైమింగ్స్‌లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. కొత్త సమయాలు ఇలా ఉన్నాయి: ఉదయం 6:00 గంటలకు, ఉదయం 8:00 గంటలకు, ఉదయం 11:00 గంటలకు, మధ్యాహ్నం 12:30 గంటలకు మరియు రాత్రి 9:30 గంటలకు (నైట్ రైడర్/స్లీపర్). ప్రయాణికులు ఈ కొత్త సేవలను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. టికెట్లు ఆన్‌లైన్ ద్వారా లేదా విశాఖపట్నం ఆర్ టి సి బస్ స్టేషన్‌లో బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

## ట్రాఫిక్ నియంత్రణకు స్టాపర్లు ఎంతగానో అవసరం

**ఆరిలోవ, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో ట్రాఫిక్ నియంత్రణ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది ఐఎఫ్‌ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) మరియు మిలాన్–2026 ట్రాఫిక్ నిబంధనలకు సహకరిస్తూ నగర ట్రాఫిక్ పోలీసులకు 30 ట్రాఫిక్ బారికేడ్లు (స్టాపర్లు) అందజేశారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ ట్రాఫిక్ సీఐ అమ్మి నాయుడు మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బందిని అభినందిస్తూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు.మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం భద్రత కోసం మెడికవర్ హాస్పిటల్స్ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.




## విశాఖచరిత్రలో నిలిచిపోయే ఘట్టం - అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ..

**- విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీభరత్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ నగర చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు. దేశ సముద్ర శక్తి, వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ఈ విశిష్ట వేడుక మన అందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. భారత సాయుధ దళాల సర్వసైన్యాధికారిణి హోదాలో గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్వహించిన నౌకాదళ సమీక్ష కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రెసిడెన్షియల్ యాచ్ ఐ.ఎన్.ఎస్ సుమేధ పై నుంచి సముద్రంలో సమీకృతమైన నౌకాదళాలను సమీక్షించిన ఘట్టాన్ని ఆయన స్వయంగా వీక్షించారు. ఈ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భారత నౌకాదళంతో పాటు 71 దేశాలకు చెందిన యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లు, కోస్ట్ గార్డ్ నౌకలు పాల్గొని గౌరవ వందనం సమర్పించాయి. ప్రపంచ దేశాలతో మైత్రి, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేస్తూనే, స్వదేశీ పరిజ్ఞానంతో అధునాతన రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటున్న భారతదేశం తన ప్రత్యేకతను ప్రపంచానికి చాటుతోందని శ్రీభరత్ తెలిపారు. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భాగంగా ఐ.ఎన్.ఎస్ సుమిత్ర నౌకను అధిరోహించిన ఎంపీ శ్రీభరత్, నౌకలోని అతిథి పుస్తకంలో సంతకం చేశారు. భారత నౌకాదళ సిబ్బందితో పరస్పరం మాట్లాడి వారి సేవా స్ఫూర్తిని అభినందించారు. అదేవిధంగా దేశానికి గర్వకారణమైన విమాన వాహక నౌక ఐ.ఎన్.ఎస్ విక్రాంత్ ను సందర్శించిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా స్పందిస్తూ, స్వదేశీ సాంకేతికతతో నిర్మితమైన విక్రాంత్ దేశ రక్షణ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. యువతకు ఇది గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. విశాఖపట్నం నగరం అంతర్జాతీయ వేదికగా మారిన ఈ చారిత్రాత్మక రోజు ఎప్పటికీ గుర్తుండిపోతుందని, దేశ భద్రతలో నౌకాదళ పాత్రను ప్రపంచానికి తెలియజేసే గర్వకారణ సందర్భంగా ఈ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ నిలిచిపోతుందని ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు.

## కేంద్ర మంత్రితో కరచాలనం చేసిన పోలీసు జాగిలం

**- విశాఖ విమానాశ్రయంలో ఆసక్తికర దృశ్యం**



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం విమానాశ్రయంలో ఈ రోజు ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. సముద్ర తీరంలో నిర్వహించిన అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష కార్యక్రమాన్ని ముగించుకుని ఢిల్లీకి బయలుదేరిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలోని అతిథుల గదినుంచి బయటకు వస్తున్న సమయంలో అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీసు జాగిలం "రాకీ" ఆయన దృష్టిని ఆకర్షించింది. పెంపుడు, సాధు జంతువులంటే అపారమైన మమకారం కలిగిన మంత్రి, జాగిలం వద్దకు చేరుకుని మచ్చికగా తల నిమిరి కరచాలనం చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న వారితో మాట్లాడిన మంత్రి, దేశంలోని విమానాశ్రయాలలో భద్రతా వ్యవస్థలో పోలీసు జాగిలాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విశ్వాసం, విధేయత, అప్రమత్తతలో జాగిలాలు ప్రత్యేకమైనవని పేర్కొన్నారు. భద్రతా వ్యవస్థలో అవి నిస్వార్థంగా సేవలందిస్తున్నాయని అభినందించారు. ఇక జంతువులపై ప్రేమతో ప్రసిద్ధి పొందిన మంత్రి, శ్రీకాకుళంలోని తన నివాసంలో గోశాల నిర్వహిస్తున్నారని, శ్రీకాకుళం మరియు ఢిల్లీలోని తన ఇళ్లలో నాలుగు జాగిలాలను పెంచుతున్నారని తెలిసింది.

# మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పరామర్శ..



**నరసన్నపేట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం రావులవలస పంచాయతీ రావులవలస గ్రామం లో ఇటీవల స్వర్గస్తులైన నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు మద్దు కృష్ణారావు అమ్మ మద్దు నరసమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ,యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఎంపీపీ ఆరంగి మురళిధర్, ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు,రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న , నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్,మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు , ఎంపిటిసి పంచిరెడ్డి సత్యం, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మంతిన రాము,జిల్లా యూత్ కార్యదర్శి పాగోటి గోవింద మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు,సెల్ సర్పంచ్లు పల్లి బుల్లయ్య, ఆడింగి సూర్యనారాయణ, యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, కనపల అరవింద్, పంచిరెడ్డి శివ, ముద్దాడ గోపి, మద్దు అమ్మన్నాయుడు, మద్దు శ్రీనివాస్, బరాటం బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొట్టా బ్యారేజ్ ను, ఎడమ కాలువను ఆధునికరించండి.

**- అసెంబ్లీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



నరసన్నపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: వంశధార ఆధునికరణకు ప్రభుత్వం చేయూతనిచ్చి రైతులకు కల్పవల్లిగా ఉన్న వంశధార కాలువ ఆధునీకరణ పనులను ప్రభుత్వం చేపట్టాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. బుధవారం అసెంబ్లీలో జీరో అవర్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వంశధార ఎడమ కాలువ నుండి నరసన్నపేటకు 67 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అలాగే టెక్కలి ,పలాస కు కూడా సాగునీరు వెళుతుందని పేర్కొన్నారు. గతంలో ఆధునికీకరణకు శ్రీకారం చుట్టామని, ప్రభుత్వం మారడంతో మొదటికి వచ్చిందని తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ప్రధాన జిల్లా కావడంతో గొట్ట బ్యారేజ్ పరిరక్షణ, ఎడమ కాలువ ఆధునీకరణకు అత్యవసర ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు కోరుతున్నారని, ఈ పనులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు వరద ముప్పి నుంచి కూడా రక్షణ లభిస్తుందని ప్రభుత్వానికి విన్నవించారు. జిల్లా రైతుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నరసన్నపేట నియోజకవర్గ రైతుల తరపున నుండి విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా చెరుకు పంట సాగు చేస్తున్న రైతులు త్రీవ నష్టాలు చవిచూస్తున్నారని, చెరుకు రైతులను ఆదుకోకపోతే చక్కెర కర్మాగారాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.

# రామాలయ ప్రతిష్ఠ మహోత్సవంలో బాబాయ్, అబ్బాయ్...

**– విశేష పూజలు నిర్వహించిన మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు – తీర్థ ప్రసాదాల స్వీకరించిన యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య..**



**నరసన్నపేట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం యారబాడు గ్రామంలో బుధవారం నుండి శ్రీ శ్రీ శ్రీ రామాలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నూతనంగా నిర్మించిన రామాలయంలో యజ్ఞ యాగాలు నిర్వహించి విగ్రహాలను ప్రాణ ప్రతిష్ట చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్ ముద్దాడ బైరాగి నాయుడు,జెడ్పీటీసీ చింతు రామారావు రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న , రాష్ట్ర తూర్పు కాపు విభాగం అధ్యక్షులు మామిడి శ్రీకాంత్,మండల అధ్యక్షులు లుకలాపు రవి, జిల్లా అధికార ప్రతినిధి బార్ల వేణు గోపాల్ రావు ,నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు,మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్ ,మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, సర్పంచ్లు ఉంగటి రాజు ,పోలాకి నరసింహమూర్తి, ఎంపిటిసి సురవరపు పాపినాయుడు ,పంచిరెడ్డి సత్యం , జిల్లా యూత్ కార్యదర్శి పాగోటి గోవింద, రాడ నర్సునాయుడు, యారబాటి కన్నబాబు, చల్ల శ్రీనివాస్ , మార్పు శేఖర్ , పంచిరెడ్డి శివ , తోట భార్గవ్, కనపల అరవింద్, నక్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ప్రధానంగా శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధి, జీర్ణోద్ధరణ పనులకు, బెండివానిపేట శ్రీరామ మందిర పునర్నిర్మాణానికి టీటీడీ నిధుల సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గంలోనీ 1990లో నిర్మించిన ఈ ఆలయం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీనివల్ల గ్రామస్తులు నిత్య పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తుల వద్ద ఉన్న నిధులు కేవలం స్థల సేకరణ మరియు ఇతర ప్రాథమిక ఖర్చులకే సరిపోతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో, గతంలో 2025 జూన్ 7వ తేదీన టీటీడీ బృందం కూడా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించిందని గుర్తుచేశారు. అలాగే, శ్రీకాకుళం మండలం కళ్లేపల్లి గ్రామంలోని పురాతనమైన శ్రీ మణి నాగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ అంశాన్ని కూడా ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ ఆలయ గర్భాలయ పునర్నిర్మాణం కోసం కామన్ గుడ్ ఫండ్ నుండి రూ. 35 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే స్థానిక దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అంచనాలు రూపొందించి నివేదికలు పంపిన విషయాన్ని మంత్రికి గుర్తుచేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో శిథిలావస్థలో ఉన్న పురాతన ఆలయాలను గుర్తించి వాటి పునరుద్ధరణకు తగిన నిధులు కేటాయించాలని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నిత్య ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలకు దేవాదాయ శాఖ తరపున ఆర్థిక సహకారం అందించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. స్థానిక భక్తుల కోరిక మేరకు కొన్ని ముఖ్యమైన ఆలయాల్లో మౌలిక వసతుల కల్పన ఆవశ్యకతను వివరిస్తూ ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గొండు శంకర్ చేసిన విజ్ఞప్తులపై మంత్రి సానుకూలంగా స్పందించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, నివేదించిన పనులను పరిశీలించి త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.




# పేదలకు మెరుగైన వైద్యం అందాలంటే కూటమి తోనే సాధ్యం

**- మంత్రి అచ్చెన్నాయుడు కృషికి నిదర్శనమే ఆయుష్ ఆసుపత్రి - రాష్ట్రానికి గరిష్ట నిధులు రాబట్టడంలో కీలకపాత్ర - పేద ప్రజల కోసమే నిరంతర కృషి - టెక్కలి ని అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యం - ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కోటబొమ్మాలి ఏఎంసి డైరెక్టర్ జర్జాన రాంజీ**



**టెక్కలి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తూ అడుగులు వేస్తున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాలి ఏఎంసి డైరెక్టర్ జర్జాన రాంజీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందాలంటే కూటమి తోనే సాధ్యమవుతుందని అన్నారు. అందుకు అనుక్షణం అడుగులు వేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిరంతర కృషికి ఫలితమే ఈ 50 పడకల ఆయుష్ ఆసుపత్రి అని కొనియాడారు. అప్పట్లో పాత ఆస్పత్రి తీసుకువచ్చింది, నేడు కొత్త ఆసుపత్రికి తీసుకువచ్చింది మరియు మరల ఈ ఆయుష్ ఆసుపత్రి తీసుకువచ్చింది కూడా కింజరాపు అచ్చెన్నాయుడు నేనని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని,ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వ పెద్దపేట వేస్తుందని గుర్తు చేశారు. టెక్కలిలో 15 కోట్ల వ్యయంతో ఈ కీలక ప్రాజెక్ట్ ను నిర్మించేందుకు ఆయుష్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కే దినేష్ కుమార్ ఐఏఎస్ ఉత్తరవులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసినదే. అయితే ఈ ఆస్పత్రి కార్యరూపం దాల్చడం కోసం మంత్రి చేసిన కృషి ఎవ్వరూ ఎన్నటికీ వెలకట్టలేనిదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో జాతీయ ఆయుష్ మిషన్ ద్వారా రాష్ట్రానికి గరిష్ట నిధులు రాబట్టడంలో మంత్రి కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. మండల కేంద్రంలో దూర ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలకు ఆయుష్ వైద్య సేవలు మరింత చేరువగా కావాలనే సంకల్పంతో వైద్య కేంద్రంగా టెక్కలిని అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యంగా ఈ ఆస్పత్రి ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. ఈ ఆస్పత్రి ప్రారంభమైతే జిల్లాలో ఉన్న ప్రజలకు ఆయుర్వేదం, యోగ, హోమియోపతి మరియు ప్రకృతి వైద్య సేవలు ఒకే వేదికపై అందుబాటులోకి రానున్నాయన్నారు. ప్రజారోగ్యానికి ప్రార్ధన్యం ఇస్తూ, ఆరోగ్యకరమైన సామాజ నిర్మాణం దిశగా టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.

## మినీ గురుకుల టీచర్స్ ను విధులు నుండి తొలగింపు

**- నకిలీ సర్టిఫికేట్లు పై విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తింపు**

**కొత్తూరు, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సీతంపేట ఆధ్వర్యంలో కొత్తూరు మండలం కారిగూడ మినీ గురుకులం బాలికల పాఠశాల లో నకిలీ సర్టిఫి కేట్లు పై పనిచేస్తున్న ఇద్దరు కాంట్రాక్టు టీచర్లను ఐటీడిఎ ప్రాజక్టు అధికారి విధులు నుండి తొలగించారు. మినీ గురుకులం పాఠశాల లో కాంట్రాక్టు పద్ధతి లో సి ఆర్ టి టీచర్స్ గా పనిచేస్తున్న నిమ్మల దులేనంత్రిని (సి ఆర్ టి హిందీ ) , లిమ్మల శ్రీ లక్ష్మి (సి ఆర్ టి తెలుగు) ఉత్తర ప్రదేశ్ లోని బుందేల్ కండ్ విశ్వవిద్యాలయం నుండి పొందిన నకిలీ బిఇడి సర్టిఫికేట్లు తో ప్రస్తుతం పనిచేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు పై సీతంపేట ఐటీడిఎ ప్రాజక్టు అధికారి నిర్వహించిన సమగ్ర విచారణ లో బుందేల్ కండ్ విశ్వావిద్యాలయం లో పొందినవి నకిలీ బి ఇడి సర్టిఫికెట్లు అని నిర్ధారించడం తో లిమ్మల దులేంత్రిని, యల్ శ్రీ లస్మిని కాంట్రాక్ట్ సి ఆర్ టి ఉద్యోగాలు నుండి ఐటీడిఎ పీఓ తొలగిస్తూ ఉత్తర్వులు జరీ చేశారు. ఈ సంఘటన ఉదహరిస్తూ ఎవరైనా ఉపాధ్యాయ మరియు ఉపాధ్యా యేతర సిబ్బంది వారి విద్యార్హత కు సంబంధించి ఎటువంటి నకిలీ సర్టిఫికేట్లు తో పనిచేస్తున్నట్లు తెలిసినచో వారిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పీఓ జారీ చేసిన ఉత్తర్వులలో హెచ్చరించారు.




## గుమ్మడివరంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**సీతానగరం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదేశాలతో బుధవారం లచ్చయ్య పేట గ్రామం నుండి గుమ్మడివరం వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెంట సత్యం నాయుడు, రౌతు వేణుగోపాల్ నాయుడు, కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు గ్రామ సర్పంచ్ వంజరాపు సన్యాసినాయుడు వంజరాపు గుంప స్వామినాయుడు తెంటూ వెంకటప్ప నాయుడు మండల పార్టీ పెద్దలు గ్రామ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శక్తి టీమ్ అవగాహనా కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తియాప్ గూర్చి పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో పాలకొండ టౌన్ లో, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, లోని మహిళలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝాన్సీ బాయి మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. గ్రామం లోకీ కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. బాలబాలికల రక్షణ కోసం 1098 సైబర్ క్రైమ్ కొరకు 1930 డ్రగ్ కొరకు 1972 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు మహిళా హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.ప్రకృతాంబ, కానిస్టేబుల్స్, ఏ.రాము, గిరి ప్రసాద్, శోభ రాణి, ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలను ముస్తాబుగా తయారు చేయాలి

**– మండల ప్రత్యేకాధికారి జి.చిన్నబాబు**



**సీతంపేట (మేజర్ న్యూస్) :** సీతంపేట మండలంలోని అన్ని గ్రామాలను ముస్తాబుగా తయారు చేయాలని సీతంపేట మండల ప్రత్యేకాధికారి జి.చిన్నబాబు అన్నారు. బుధవారం ఆయన సీతంపేట మండలం ఇప్పగూడ గ్రామాన్ని పరిశీలించారు. గ్రామాన్ని ముస్తాబుగా తయారు చేయడంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో స్వాగత ద్వారాన్ని వెదురుతో ఏర్పాటు చేసి, కూర్చోవడానికి వీలుగా బెంచీలను ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగర సంగ్రామ పోస్టర్ ఆవిష్కరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం ఎమ్ఆర్సి కేంద్రం వద్ద ఏపీసీపీఎస్ఇఎ మండల బాధ్యులు కొరికానా చిన్నప్పల నాయుడు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22 ఎపిసిపిఎస్ఇఎ వారు సిపిఎస్ రద్దు కొరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న " సాగర సంగ్రామ దీక్ష" కు పిలుపునిస్తూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎపిటి ఎఫ్, పీఆర్టియు, యుటిఎఫ్, ఎస్టియు బాధ్యులు మరియు సిపిఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నీ మాతృ సంఘాలు నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ మరియు ఒపీఎస్ ఉద్యోగులంతా భారి స్థాయి లో సాగర సంగ్రామ దీక్ష పాల్గొని సిపిఎస్‌ను రద్దు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హేమని కుమార్, వాసు, శాసపు వాసుదేవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో నాటు సారాను అంతం చేయాలి

**అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర**




**పార్వతీపురం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో నాటు సారాను పూర్తిగా అంతం చేసి అక్కడి యువతను సన్మార్గంలో నడిపించడానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ స్పీకర్ రామకృష్ణంరాజు అధ్యక్షతన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవోదయ పథకం ద్వారా నాటుసారైనా అరికట్టడానికి 2019 ముందు తెలుగుదేశం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని అయితే ఆ చర్యలు ఫలవంతం అవుతున్న సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. ఆ ప్రాంతంలో ఓ ముఠా రెల్లి సామాజిక వర్గీయులతో నాటు సారా తయారు చేయించి విక్రయాలు సాగిస్తూ డబ్బులు ఆర్జిస్తున్నారని విమర్శించారు. యువత రోజు ఐదారు వేల రూపాయలు సంపాదించడంతో అటువైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని సభకు వివరించారు. దీనిపై తాను వ్యక్తిగతంగా అనేకమార్లు పోరాటం చేసినప్పటికీ నాటు సారా వ్యవస్థను అరికట్టలేకపోతున్నామని పేర్కొన్నారు. కొందరు అధికారులు కంచే చేను మేస్తున్నట్లుగా వ్యవహరిస్తూ అక్రమాలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి ఆ ముఠా ఆటలను కట్టడి చేసి పార్వతీపురం యువతను సన్మార్గంలో నడిచేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. యువతకు మంచి ఉపాధి కల్పించడం ద్వారా వారిని నాటుసారా తయారీకి దూరంగా ఉంచవచ్చునని వెల్లడించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రతిపాదనకు సభ్యులందరూ బల్లలు తరుస్తూ హర్షద్వానాలు వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణ కలిగిన విద్యతో మెరుగైన సమాజం

**– బిషప్ రాయరాల విజయ్ కుమార్**




**పాలకొండ, మేజర్ న్యూస్ :** భావితరాలకు బాటలు వేసే మెరుగైన సమాజం కోసం క్రమశిక్షణ కలిగిన విద్య అవసరమని శ్రీకాకుళం నేత్రాసనం బిషప్ రాయరాల విజయ్ కుమార్ అన్నారు.మంగళవారం స్థానిక ఆర్సిఎం చర్చి ప్రాంగణంలో లూర్ధు మాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిషప్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు అవసరమైన పాఠ్యాంశాలను ఇంగ్లీష్ మీడియం ద్వారా అందజేసేందుకు తమ పాఠశాలల ద్వారా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం అందించాలని తద్వారా మంచి విద్యను అందజేసేందుకు మార్గం సులభతరమవుతుందన్నారు. దశాబ్దాల కాలంగా వేలాదిమందిని విజయవంతులుగా తీర్చిదిద్ది ఉన్నత సమాజం కోసం కృషి చేసిన ఘనత ఆర్.సి.యం.పాఠశాలలకు దక్కుతుందన్నారు. ప్రముఖులు మాట్లాడుతూ విద్య సమాజానికి ఎంత అవసరమో అలాగే క్రమశిక్షణతో జీవితం ఎంత మెరుగుపడుతుందో తెలియజేశారు. అనంతరం బిషప్ రాయరాల విజయ్ కుమార్‌కు దుస్సాలువతో సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ టి డొమినిక్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సావియో,దూసి దేవరాజ్,పి సుందరరావు, స్లీవరాజ్, అల్ఫోన్స్ అతిధులుగా వచ్చారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

**– సీతారాంపురంలో శ్రీఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు – ధర్మకర్తలు చీకటి దామోదర రావు,హైమావతి దంపతులు**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** మండలంలోని కొంకడివరం పంచాయతీ పరిధిలోని సీతారాం పురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ ములు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి.శ్రీఅభయాంజ నేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు బుధవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహించనున్నారు.శ్రీఅభయాంజ నేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు బుధవారం నుంచి ప్రారంభం సందర్భంగా విద్యోపాసకులు కర్రి సంతోష్ కుమార్ శర్మ,గ్రామ పురోహితులు కర్రి రాంబాబుశర్మ, కర్రి మురళీమో హన్ శర్మల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం విఘ్నేశ్వరపూజ,పుణ్యా హవా చనం, కంకణ ధారణ,రక్షా సూత్రధారణ, మండపారధన తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు.

శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం ప్రారంభం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పెద్ద భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీఅభయాం జనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు సంద ర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు చీకటి దామోదరరావు, హైమావతి దంపతులు, బడే త్రినాధరావు,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# మీ స్టైల్‌లో పాలన చేయండి

## కమిషనర్ బాలస్వామికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు రాజేశ్ విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** 'సీనియర్ కమిషనర్‌గా విజయనగరం నగర పాలక సంస్థ కు రావడం ఆనందంగా ఉంది. మీ స్టైల్ ఆఫ్ పాలన చేయండి. మీరు సీనియర్ కమిషనర్. నగర పాలక సంస్థలో మీ మార్కు ఉండేలా పాలన సాగాలి'. అని కొత్త కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బాలస్వామికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌వివి రాజేశ్వరరావు (రాజేశ్) కోరారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన స్టాండింగ్ కమిటి సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ రెగ్యులర్ కమీషనర్ నగరానికి రావడం ఆనందంగా ఉందన్నారు. సీనియర్ కమీషనర్ గా నగర పాలక సంస్థ లో మీ మార్కు ఉండే విధంగా పరిపాలన ఉండాలని కోరారు. ఒక్కొక్క కమిషనర్ ఒక్కో ఆలోచనతో పాలన సాగించారని, సెక్షన్ హెడ్స్ కు బాధ్యతలు అప్పగించాలని కోరారు. ఎవరి పని వారు చేసుకునేలా అవకాశం



కల్పించాలని సూచించారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఏ నగరపాలక సంస్థ చేపట్టని విధంగా ప్రస్తుత పాలకవర్గం హయాంలో 250 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా మహిళా పార్కు,చిల్డ్రన్ పార్కు, 28 జంక్షన్ల సుందరీకరణ చేశామని తెలిపారు.

**రెడ్డి రాజ్ కుమార్‌ని బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి :**

అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ జులుం ప్రదర్శిస్తూ అరకొర పనులు చేస్తున్న నగర పాలక సంస్థ కాంట్రాక్టర్ రెడ్డి రాజ్ కుమార్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని రాజేశ్ డిమాండ్ చేశారు. రాజ్ కుమార్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆరునెలల క్రితమే చెప్పామని, అయితేశీ ఇంజనీరింగ్ అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆయన నిలదీశారు. రాజ్ కుమార్ కేవలం గ్రాంట్ వర్కులు మాత్రమే చేస్తున్నాడని, జనరల్ ఫండ్స్ వర్కులు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. 36 శాతం తక్కువకు వర్కు టెండర్ చేశాడంటే ఆ పనిలో నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించాలని కోరారు. అదనపు ధరావత్తును వసూలు చేయడం వల్ల వర్కు క్వాలిటీగా ఉంటుందని తెలిపారు. రెడ్డి రాజ్ కుమార్ అధికారులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని రాజేశ్ హెచ్చరించారు.

**సతీష్ పరిస్థితి మరీ బరితెగింపు :**

సతీష్ అనే కాంట్రాక్టర్ పరిస్థితి మరీ దారుణంగా ఉందని రాజేశ్ అన్నారు. అరకొర పనులు చేస్తున్న ఈ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలలో హరికృష్ణకు పతకాలు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** నెల్లిమర్లకు చెందిన మాజీ సైనికుడు, చీపురుపల్లి ఫైర్ స్టేషన్ లో పనిచేస్తున్న ఫైర్ మాన్ ఎస్. హరికృష్ణ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో ఇటీవల నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. జబల్పూర్‌లో నిర్వహించిన 45వ అఖిలభారత మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో 45 ప్లస్ వయస్సు కేటగిరిలో పాల్గొన్న హరికృష్ణ 1500 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకాన్ని, 4×100 రిలే పరుగుపందెంలో రజిత పథకాన్ని సాధించారు. రెండు దశాబ్దాల పాటు ఆర్మీ సైనికుడిగా పని చేసిన హరికృష్ణ ఉద్యోగ విరమణ అనంతరం ఫైర్ మాన్‌గా ఉద్యోగంలో చేరారు. జబల్పూర్ పోటీలకు ముందు గుంటూరు జిల్లా పెదనందిపాడులో నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో 400 మీటర్లు, 1500 మీటర్లు, 5000 మీటర్లు,4×100 రిలే పరుగు పందెం పోటీలలో హరికృష్ణ నాలుగు బంగారు పతకాలను సాధించి సంచలనం సృష్టించి రాష్ట్ర జట్టు తరుపున జాతీయస్థాయి పోటీలకు వెళ్లారు. అలాగే రాజస్థాన్ లోని ఉదయపూర్ కేలగాన్‌లో జరిగిన 1వ అఖిలభారత ఫైర్ సర్వీస్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్న హరికృష్ణ 1500 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించారు. హరికృష్ణ జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించడం పట్ల జిల్లా అగ్నిమాపక అధికారి బీవీ రామ్ ప్రకాష్, చీపురుపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం సాంబమూర్తి, సహచర సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఈ ప్రాంతానికి, అగ్నిమాపక దళ శాఖకు కీర్తి ప్రతిష్టల పెంచాలని ఆకాంక్షించారు.

# ఆప్తాల్మిక్ ఆఫీసర్ వసంతరావు సేవలకు గుర్తింపు



**తెర్లాం ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్) :** వృత్తినే పరమావధిగా భావించి గత 30 సంవత్సరాలలో మారు మూల గ్రామాలను సైతం సందర్శించి లక్షలాది మందికి నేత్ర వైద్య సేవలు అందించి, వేలాది మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించడంలో అతనికి అతనే సాటి. అతనే సప్పటి వసంతరావు. ప్రస్తుతం విజయనగరం జిల్లా , తెర్లాం మండలంలోనీ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పెరుమాలిలో పనిచేస్తున్నారు. ఎక్కడ, ఎంత మారుమూల ప్రాంతంలో పనిచేసిన ప్రజలకు అందుబాటులో ఉంటూ నేత్ర పరీక్షలు చేయడం, ప్రజలకు కంటి ఆరోగ్యం పైన ఉండే అపోహలు పారద్రోలే విధంగా నేత్ర సంరక్షణ అవగాహన కార్యక్రమాలు పాఠశాలలోను, గ్రామాల్లోనూ నిరంతరం చేపట్టడంలో అతనికి సాటి లేరు. ముఖ్యంగా చిన్నా రుల కంటి ఆరోగ్యం పట్ల తల్లులకు, యువతకు అవగాహన కల్పించడం అతని యొక్క నిరంతర ప్రక్రియ. పాఠశాలలను సందర్శించి విద్యార్థులలో దృష్టిలోపాలకు కారణాలు, నివారణ మార్గాలు వివరించడంలో ఉపాధ్యా యుని పాత్రలో కనిపిస్తారు. జీవన సరళి కారణంగా వచ్చే బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధుల పట్ల మహిళలకు, పాఠశాల విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు నిరంతరం తన వంతుగా కృషిచేయడం ఆయన ప్రవృత్తి. రక్తదానం, నేత్రదానం, అవయవదానం పైన మహిళలకు, యువతకు అవగాహన కల్పించడం, శిబిరాలను, అవగాహన ర్యాలీలు నిర్వహించడం, ప్రింట్ మీడియా ద్వారా వ్యాసాలు వ్రాయడం, జిఎంఆర్ సామాజిక రేడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో సరిలేరు ఎవ్వరు అనే చందనంగా అతని పనితీరు ఉంటుంది. అతను చేయని సామాజిక కార్యక్రమం అంటే యేదిలేదని చెప్పవచ్చు.

**పి4కు 2016లో నాంది పలికిన వసంతరావు :** చిరు ఉద్యోగిగా ప్రాంతీయ ఆసుపత్రి, రాజాంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ గా 2011- 2020 మధ్య పనిచేసేటప్పుడు రాజాం పట్టణంలోని తిమ్మయ్య పేట గిరిజన గ్రామ ప్రజల దుస్థితి అతనిని బాగా కలచివేసింది. ఆ గ్రామాన్ని 2016లో దత్తత తీసుకు న్నారు. ముందుగా గ్రామంలోని బడిబయట ఉన్న విద్యార్థులను గుర్తించారు. మూసివేసిన పాఠశాలను మండల అభివృద్ధి అధికారికి సంప్రదించి తెరిచారు. ప్రతి రోజు రెండు గంటల సేపు విద్యార్థులకు పాఠాలు బోధించే వారు. పిమ్మట విద్యార్థులను వసతి గృహంలో చేర్పించి వారి చదువుకు కావలసినవి సమకూర్చారు. డ్రపౌట్స్ ను రూపుమాపారు. అనంతం గ్రామ ప్రజలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించిన వసంతరావు వారి మౌలిక వసతుల లేమి సమస్యలు, త్రాగు నీరు, రోడ్లు , మరుగుదొడ్లు లేకపోవడం, వంట గ్యాస్ లేకపోవడం, పెన్షన్లు వంటి పలు రకాల సమస్యలు తెలుసు కున్నారు. ఆపిమ్మట ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులతోను, నగర పంచాయతీ అధికారులతో, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓలతో సంప్రదించి పలుమార్లు అర్జీలు అందజేశారు. ఒకప్పుడు అరకొర చదువులతో ఉన్న ఆ గ్రామ ప్రజలు 2025 నాటికి డిగ్రీ, నర్సింగ్, టెక్నికల్ విద్య నభ్యసించి తమ కాళ్ల పైన తాము నిలబడేటట్టు చేయడంలో వసంతరావు కృషి అనిర్వచనీయం.

## స్వయం సహాయ సంఘాలు ఆదాయాన్ని పెంచుకోవాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాలు ఆదాయాన్ని పెంచుకోవాలి ప్రత్యేక అధికారి వి.విశ్వేశ్వరరావు సూచించారు. నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో ఈ నారీ, వీవోఎలకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల ఇన్కమ్ సర్వే యాప్ గురించి శిక్షణ అందించారు. ఏపీఎం సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్‌సీ నరసింగరావు, సీసీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత ఉండాలి

**– ఏపీవో గోలగని త్రినాధరావు**



**రామభద్రపురం మేజర్ న్యూస్ 18 ఫిబ్రవరి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనుల్లో పారదర్శక గాచేపట్టాలని ఏపీవో గొలగాన త్రినాధరావు సూచించారు. మండల పరిధిలో పాత రేగగ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు ముఖ్యంగా మాస్టర్లు తేడా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు పనులకు వచ్చేవారు ఒకరు పేరు మరొకరు వస్తే వారి యొక్క జాబ్ కార్డు రద్దు చేస్తామని సూచించారు ప్రతిరోజు ఉదయం 7:30 నుంచి 11:30 వరకు పనులు చేయాలని వేతనదారులకు సూచించారు పాత రేగ ఫీల్డ్ అసిస్టెంట్ చనిపోవడంతో కొత్తరేగ ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి ఈశ్వరరావు ఇన్ఛర్జి అప్పగించడం జరిగిందని వారి యొక్క ఆధ్వర్యంలో పనులు సక్రమంగా చేసుకోవాలన్నారు.

### వివాదాస్పదమైన శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో

## భూమి పూజలు ఎలా చేస్తారు?

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న**



**బొబ్బిలి, ఫిబ్రవరి 18: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో వివాదాస్పదములో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ జ్యూట్ మిల్ భూమిలో రెవెన్యూ యంత్రాంగం ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను తొలగించి అదే భూమిలో భూమి పూజలు చేసినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని భూమి హెచ్చరిక బోర్డులును తొలగించి. ఆ స్థలంలో భూమి పూజలు ఎలా చేస్తారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న అన్నారు. బుధవారం శ్రీ లక్ష్మీ జూట్ మిల్ భూ వివాదంపై బొబ్బిలి మండల తాసిల్దార్ ఎం శ్రీను గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మునకాల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూముల్లో ఉన్నటువంటి రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకుని పేదలకు పంచేవరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని. కొంతమంది ఆక్రమణదారులు తప్పుడు పద్ధతుల్లో జూట్ మిల్ భూములు కబ్జాలకు పాల్పడితే సిపిఐ పార్టీగా ఊరుకోబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రంగా స్పందించి ఏదైతే జూట్ మిల్ భూముల్లో ప్రభుత్వ భూమి ఉందో తక్షణమే సర్వే జరిపి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి ఆ బోర్డులు తొలగించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వెలగాడ కృష్ణ సిపిఐ నాయకులు రాకోటి నాగమ్మ. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి శ్రవణ్ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి



**రామభద్రపురం, ఫిబ్రవరి 18 ( మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని ఎంపీడీవో రత్నం ఆదేశించారు. మండల పరిధిలోని తారాపురం గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయంలో గ్రీవెన్సు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది సవ యపాలన పాటించాలని సూచించారు. అలాగే గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా ఈ వేసవిలో చూడాలని తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. అంగన్వాడీ కేంద్రాన్ని కూడా పరిశీలించి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఏఎంసి వైస్ చైర్మన్ మాతృ మూర్తి పెద్ద కర్మలో

## పాల్గొన్న రామ్ మల్లిక్ నాయుడు



**గుర్ల, ఫిబ్రవరి18 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి నియోజకవర్గం ఏఎంసీ ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్ తల్లి స్వర్గస్తులైన నేపథ్యంలో బుధవారం గరిడి గ్రామంలో పెద్దకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా గెరిడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కళా వెంకట్రావు తనయుడు రామ్ మల్లిక్ నాయుడు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన ఏర్పాట్లు కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలతో ముచ్చటించారు. శివ ప్రసాద్ తల్లి మరణం ఎనలేని దని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన తెలిపారు. ఆయనతో పాటు మండల నేతలు వెన్నె సన్యాసినాయుడు,తిరుమల రాజు కిరణ్ కుమార్, పిల్ల అప్పలనాయుడు,కె.విమలారాణి,చనమల్ల మహేష్, కిలారి సూర్య నారాయణ, డాక్టర్ సుంకరి రమణమూర్తి, గొర్లి రామనాయుడు, సంచాన సన్యాసినాయుడు,మండల అప్పలనాయుడు, నియోజవర్గ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు కార్యకర్తల పాల్గొనీ శ్రద్ధాంజలి ఘటించారు.

## శోభాయమానంగా శోభాయాత్ర



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** పూల్ బాగ్‌లో నిర్మితమవుతున్న అయోధ్య బాలక్ రామమందిరం ఫిబ్రవరి 20న ప్రతిష్ట సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర బుధవారం మూడు లాంతర్లు జంక్షన్ నుండి సాయంత్రం 4 గంటలకు ప్రారంభించబడింది. వ్యవస్థాపక అధ్యక్షులు కుసుమంచి సుబ్బారావు పర్యవేక్షణలో 600 సువాసినిలతో కలశా ఊరేగింపు అంగరంగ వైభవంగా చేసారు. వేదమంత్రాల సాక్షిగా కోలాటం, శ్రీరాముని భక్తి గీతాలుతో ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు. కమిటీ సభ్యులు దవళ సర్వేశ్వరరావు, పువ్వాడ శ్రీహరి, తోట సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు విజ్జపు విజయ్ కుమార్, వైస్.గవర్నర్ డిమ్స్ రాజు,మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, కుసుమంచి మహేష్, మాటూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాయకుడికి భారతరత్న ఇవ్వాల్సిందే

**- దివ్యాంగుల నిరాహార దీక్షకు సంఘీభావం - నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన కర్రోతు**





**భోగాపురం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** మహా నాయకుడు, రాజకీయ రారాజు, సినీ లోకానికి ప్రేమికుడు, ఆంధ్రుల హృదయాల్లో చిరస్థాయిగా నిలచిన నందమూరి తారకరామారావుకి భారతరత్న అవార్డు ఇవ్వడం అనేది సమంజసమేనని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. బుధవారం భోగాపురం పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న అవార్డు ఇవ్వాలని దివ్యాంగుల నిరసన దీక్ష మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు చేస్తున్న దీక్ష సంఘీభావం తెలిపి వారికి నిమ్మరసం ఇచ్చి బంగార్రాజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం రాజ్యాంగ హక్కులను, సంక్షేమ పథకాలను తెచ్చిన మహోన్నతుడు నందమూరి అని కొనియాడారు. ఆయన చేసిన సామాజిక న్యాయం, మహిళల సాధికారత, రైతుల రక్షణ, బడుగు బలహీన వర్గాల ఉద్ధరణ ఇవన్నీ భారతదేశ చరిత్రలో అంతులేని ముద్ర వేశాయన్నారు. భారతరత్న అంటే దేశం ఇచ్చే అత్యున్నత గౌరవం. ఆ గౌరవానికి ఎన్టీఆర్ అర్హులని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాగంగా మారుతి వికలాంగుల సేవా సమితి నియోజకవర్గ కన్వీనర్ చిన్నారావును దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు కోల రామసూరి, ఎఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, మండల తెలుగుయువత అధ్యక్షులు మౌళివర్మ, ఆళ్ల వెంకటేశ్వరరావు, బొడ్డ హరిబాబు, లోకేష్, రమణబాబు, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి కృషి : మేయర్ విజయలక్ష్మి

## అజెండాలో 18 అంశాలు ఆమోదం



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగిన స్టాండింగ్ కమిటి సమావేశంలో 18 అంశాల్లో 17 ఆమోదిస్తూ ఒకటి నగర పాలక సంస్థ న్యాయవాది విషయంలో కమిషనర్ పరిశీలనకు విడిచిపెట్టి, మరో రెండు అంశాలతో కూడిన టేబుల్ జెండాను స్టాండింగ్ కమిటి ఆమోదించింది. అజెండాలో ప్రధానంగా పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ప్రధానంగా కుక్కలు నియంత్రణ విషయంలో నిధులు చెల్లించే అంశంలో కుక్కలన్నీ మా వార్డులోని విడిచి పెడుతున్నారని, ఈ విధంగా చేయడం వల్ల మా వార్డులో ఇబ్బందిగా ఉందని , దీనిపై దృష్టి సారించాలని, పిచ్చి కుక్కలు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయని, వార్డులో ప్రజలు భయపడుతున్నారని, తరలించే ఏర్పాటు చేయాలని స్టాండింగ్ కమిటీ ఎస్ వి వి రాజేశ్వరరావు ( రాజేశ్) కోరారు. అజెండాలో పొందుపర్చిన ఈ అంశాన్ని వాయిదా వేయాలని కోరారు. దీనిపై స్పందించి కమీషనర్ బి బాలస్వామి కుక్కలను వేరే ప్రాంతాలకు తరలించే అధికారం మనకు లేదని, వాటిని నియంత్రణ చర్యలు అనేవి సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం చేయాల్సిందని, కుక్కలు పెరగకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా పిచ్చి కుక్కలు విషయంలో వాటిని బయటకు తరలించే అవకాశం ఉందని, లేదంటే ఒక షెడ్ ఏర్పాటు చేసి వాటిని అదుపులోకి తీసుకొని ఇబ్బంది లేకుండా చూస్తానని అజెండాను ఆమోదించాలని కోరారు. కమీషనర్ సమాధానంతో సంతృప్తి చెందిన తర్వాత ఆ అంశాన్ని స్టాండింగ్ కమిటి ఆమోదించింది. అదే విధంగా అజెండాలోని అభివృద్ధి పనులు టెండర్లు పాడిన రెండు అంశాల్లో ప్రధానంగా 25 లక్షల రూపాయలు దాటి చేపట్టే అభివృద్ధి పనులకు ముందుగా ధరావత్తు కట్టించుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు. అదే విధంగా 70 లక్షలతో నగర పాలక సంస్థ కార్యాలయాన్ని రెన్యువేషన్ పనులు చేపట్టారని తెలిపారు మొదటి పాలకవర్గం కాబట్టి మేయర్, కార్పొరేటర్లు పేర్లుతో శిలాఫలకం వేయాలని కోరామని, ,ఇప్పుడు అలా పెట్టకూడదని ఇంజినీరింగ్ అధికారులు మమ్మల్ని తప్పుదోవ పట్టించారని ,దీనిపై కమీషనర్ గా దృష్టి సారించి నిబంధనల ప్రకారం అవకాశం ఉంటే పరిశీలించాలని కోరారు. అనంతరం ఎజెండాలో మిగిలిన అంశాలను ఆమోదించారు.

**అందరి సహకారంతో అభివృద్ధి :** అందరి సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కమిషనర్ బి బాలస్వామి అన్నారు. నగరాభివృద్ధి లో ఇప్పటివరకు ఏదైతే అభివృద్ధి చేశారో,సుందరీకరణ చేశారో దానిని కొనసాగిస్తూ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు సుంకరి నారాయణస్వామి,రేగాన రూపాదేవి, అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ఈఈ పిఎస్ వివి ప్రసాద్,డీఈలు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి , టెక్నికల్ ఆఫీసర్ ఫణి కుమార్, ఏసీపీలు ఐవి రమణమూర్తి హరిబాబు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలి

**ఉమ్మడి విజయనగరం జిల్లా చెరకు రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించి, రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన**



**బొబ్బిలి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణ విద్యార్థులు మరియు యువత ఎప్పటినుంచో కోరుతున్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల నిర్మాణ ఆవశ్యకతను గురించి బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఎమ్మెల్యే బేబినాయన ప్రస్తావించారు. గతంలో తమ పూర్వీకులు నిర్మించిన కళాశాల ఎయిడెడ్ విధానంలో ఉండేదని, గత ప్రభుత్వం ఎయిడెడ్ వ్యవస్థను రద్దు చేసిన కారణంగా పేద విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందని, బొబ్బిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. అలానే, బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామంలో ఉన్న జ్యోతీరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని అభ్యర్థించారు.

అలాగే చెరకు రైతులు గురించి మాట్లాడుతూ, ఉమ్మడి విజయనగరం జిల్లాలో చెరకు ప్రధాన వాణిజ్య పంటగా ఉండేదని, సాగు ఖర్చులు పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడడం వలన, చెరకు పంట విస్తీరణ తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఫ్యాక్టరీల ఆధ్వర్యంలో చెరకు కోతకు మిషన్లు వాడుతున్నారని, ఏపీ ఆగ్రోస్ ద్వారా మన ప్రాంత చెరకు రైతులకు వాటిని ప్రభుత్వం సబ్సిడీలో అందిస్తే, రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలియజేశారు.

# ఖైదీలపై జైలు సిబ్బంది ఎలాంటి వివక్షత చూపరాదు

## బొబ్బిలి సబ్ జైల్‌ని తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**బొబ్బిలి, ఫిబ్రవరి 18: మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి యొక్క ఉత్తర్వులు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ బొబ్బిలి సబ్ జైల్ ను బుధవారం సందర్శించి తనిఖీ చేసినారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు. వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించినారు.ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను గూర్చి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేసారు.జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ఖైదీల వివరాలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు ఖైదీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేర ప్రవృత్తిని విడనాడాలని మారుమనస్సు పొంది మంచి పౌరులుగా మెలగాలని హితవు పలికారు. సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని భోజనశాలను పరిశీలించారు. మరియు స్టోర్ రూమ్ సందర్శించి వంట సరుకులను పప్పు దినుసులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ అకస్మిక తనికి తనిఖీలో భాగంగా సబ్ జైల్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**లక్క వరపు కోట ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్) :** మండలంలోని మల్లి వీడు గ్రామం వద్ద తాను నడుపుతున్న ద్విచక్ర వాహనంకి అడ్డుగా కుక్క రావడంతో వాహనం అదుపు తప్పి క్రింద పడిపోవడంతో జరిగిన ప్రమాదంలో గాయాలు పాలు అయ్యి చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు ఎల్.కోట ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం... రెల్లి గైరంపేట పేట గ్రామానికి చెందిన ఏదేవాక శ్రీనివాస్ అనే వ్యక్తి శ్రీరాం పురం గ్రామంలో ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు ఇతను 17వ తేదీన తన యొక్క సొంత పని నిమిత్తం తన యొక్క మోటార్ సైకిల్ పైన కొత్తవలస వెళ్లి తిరిగి రాత్రి సుమారు తొమ్మిది గంటల 30 నిమిషాలకు మల్లి వీడు గ్రామము దాటిన తర్వాత రోడ్డుకు అడ్డుగా కుక్క రావడం వలన మోటార్ సైకిల్ అదుపుతప్పడం వలన రోడ్డుపై పడిపోవటం వల్ల తలకు మరియు ఎడమకాలు ఎడమ చేతులకు గాయములు అయినవి ఇది అటుగా వెళతున్న వారు గమనించి బందువులకు సమాచారం ఇవ్వగా వెంటనే 108 వాహనం ద్వారా ఎస్ కోట గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది అటు పిమ్మట మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్‌కి తరలించగా వైద్యులు అత్యవసర వైద్యం అందిస్తున్న సమయం లో మరణించడం జరిగింది అని మృతుడి భార్య ఏడువాక రమ్య రిపోర్ట్ లో పేర్కొన్నారు అని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సెంచూరియన్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**కొత్తవలస ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** మండలంలోని చింతల దిమ్మ సమీపంలో గల సెంచూరియన్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. మార్చి 16వ తారీకు నుండి జరుగుతున్నటువంటి పదవ తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు వీడ్కోలు ఏర్పాటు సభచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమణ మాట్లాడుతూ ఈ పాఠశాలలో 15 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారని ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని ఆకాంక్షించారు. చదువుతున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.. ప్రతి విద్యార్థి ఒకరినొకరు అలింగం చేసుకొని తమ మనసులోని మాటలు చెప్పుకుంటూ సరదాగా గడిపారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి అందరు ఒక్కటిగా ఇంతవరకు కలిసిమెలిసి ఉన్నామని పాఠశాలలో అందరశీ ఉత్తీర్ణులు అవ్వాలని పలువురు విద్యార్థులు తమ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో పలు సాంస్కృత కార్యక్రమాలతో సాయంత్రం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో. కరస్పాండెంట్ ప్రసాద్. క్లాస్ టీచర్ కోటేశ్ రాజు స్వప్న మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ గృహాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## ప్రత్యేక అధికారి డాక్టర్ రామారావు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం లబ్ధిదారుల పెండింగ్ గృహాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా సమగ్ర శిక్షణ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మరియు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రామారావు అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణ శాఖ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 నుండి 2023 సంవత్సరం మధ్యలో గతంలో నిలిచిపోయిన బి ఎల్ 50, ఎల్ ఎల్ 26 ఆర్ ఎల్ 20 మొత్తం 96 గృహాలును ఉగాది నాటికి పూర్తి చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదనంగా బీసీ, ఎస్సీలకు 50,వేలు, ఎస్టీలకు 75వేలు పెంచడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేసినచో బిల్లులు వెంటనే అందివ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్ కుమార్, హౌసింగ్ ఏఈ రాజేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# కొత్తవలస రైల్వే 3వ, 4వ లైన్ సర్వే-మంగళ వీధిలో ఇళ్ల తొలగింపుపై ఆందోళన



కొత్తవలస. ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్. పట్టణంలోని సబ్బవరం రోడ్డు వద్ద 12వ వార్డులోని మంగళ వీధిలో రైల్వే 3వ, 4వ లైన్ పనుల రైల్వే విస్తరణలో భాగంగా ఇక్కడ ఉన్న ఇళ్లను, ఇల్లు స్థలాలను తొలగించే అవకాశ ముండటంతో అధికారులు బుధవారం సర్వే చేపట్టారు. ఈ సర్వే కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, “మేము కూలి పనులు చేసుకునే సాధారణ కుటుంబాలు. మా ఇల్లు, ఇల్లు స్థలాలు పోతే జీవనోపాధి దెబ్బతింటుంది. కాబట్టి రీ-సర్వే నిర్వహించి, సరైన పరిహారం ఇవ్వాలని కుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగం కల్పించాలని . ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువల ప్రకారం కాంపెన్సేషన్ ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలి” అని డిమాండ్ చేశారు వెంటనే అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలని ఓవైపు రైల్వే అధికారులు మరోవైపు జిల్లా కలెక్టర్ వారు మా మా గోడి విని మమ్మల్ని ఆదుకోవాలని పనులు కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో లెంక భాస్కర్, ఎం. పెంటాజీ, కారుమూరు కృష్ణ, ఎంపీటీసీ బాబీ తదితరులు పాల్గొని స్థానికులకు మద్దతు తెలిపారు.

# విజయవంతమైన డీ వార్మింగ్ డే కార్యక్రమం

## – వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన డీ వార్మింగ్ డే కార్యక్రమం అందరి సహకారంతో విజయవంతం అయ్యిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, మరియు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడాది నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలు, విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేయించడం జరిగిందని పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తప్పిపోయిన పిల్లలు, విద్యార్థులకు ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది ఈ నెల 24న నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేయించడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు.

# అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం (మేజర్ న్యూస్) :** ప్రతీ నియోజకవర్గంలో ప్రధాన అంశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి అంశాలు, విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్, రెవెన్యూ, రీసర్వే తదితర అంశాలపై తమ ఛాంబర్లో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చెనెల 4వ తేదీన జిల్లా అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద సమీక్షా సమావేశం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆయా నియోజకవర్గాల ఎంఎల్ఏ సూచనల మేరకు, ఎక్కువమందికి ప్రయోజనం కల్గించే అంశాలను మాత్రమే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలైనా ఎంపిక చేయవచ్చునని, ప్రస్తుత వాటి స్థితిగతులను కూడా నివేదికలో తెలియజేయాలని సూచించారు. విశాఖ ఎకనామిక్ రీజయన్‌పై సమీక్షిస్తూ, రాజాం, చీపురుపల్లి ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై ప్రశ్నించారు. త్వరగా భూమిని గుర్తించి బదిలీ చేయాలని ఆదేశించారు. ఫుడ్ పార్కులు, ఇతర ప్రాజెక్టులపై ఆరా తీశారు. రెవెన్యూ వర్క్‌షాప్స్, రీసర్వే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. వెబ్‌ల్యాండ్ డేటా కరెక్షన్స్, మ్యుటేషన్, జాయింట్ ఎల్పిఎంలు, సబ్ డివిజన్, పట్టాదారు పాసుపుస్తకాల తయారీ తదితర అంశాలపై చర్చించి, ఆదేశాలను జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ ఇ.మురళి, సిపిఓ పి.బాలాజీ, నియోజకవర్గ ప్రత్యేకాధి కారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ నగదు చెల్లించాలి

– రైతు సంఘ నాయకులు డిమాండ్



**సీతానగరం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సిసిఆర్ కార్డులు వచ్చిన కౌలురైతులందరికీ అన్నదాత సుఖీభవ 20 వేలు వెంటనే చెల్లించాలి ఏపీ రేతు సంఘం నాయకులు డిమాండ్. రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు ఇచ్చి అన్నదాత సుఖీభవ, పంటరుణాలు, నష్టపరిహారాలు, భీమా వెంటనే ఇవ్వాలి. బడ్జెట్లో నిధులు పెంచాలి. ఈ మేరకు డిమాండ్‌తో ఏపీ రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో 18న మండల కేంద్రంలో అలాగే 23న కలెక్టరేట్ వద్ద నిరసనగా కార్యక్రమం సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచారంలో భాగంగా అంటి పేట వెంకటాపురం. వెన్నెల బుచ్చంపేట, లచ్చయ్యపేట తదితర గ్రామాల్లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి, నాయకులు ఎర్రి నాయుడు స్వామి నాయుడు,రైతు సంఘం జిల్లా నాయకులు రెడ్డి సత్యనారాయణ, వెంకటరమణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

### నేటితో గురుకులంలో

## దరఖాస్తుల స్వీకరణకు గడువు పూర్తి

- 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి
- గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి వెల్లడి
- ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు నేటితో గడువు పూర్తి






**గరుగుబిల్లి, ఫిబ్రవరి18, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాల మరియు కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదవతరగతి మరియు ఇంటర్ ప్రవేశాలకు గురువారం లోగా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి తెలిపారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో బుధవారం స్థానిక విలేకరులతో ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి మాట్లాడారు.5 వ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం ఈనెల 19వ తేదీలోగా హెచ్‌టిటిపి ఎస్://ఏపీబిఆర్ ఏజిసిఇ టి.ఏ పి సిఎఫ్ఎస్ఎస్ ఇన్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని ప్రిన్సిపాల్ అరసాడ రజనీ కుమారి వెల్లడించారు. ఐదవ తరగ తిలో ప్రవేశాలకు మూడు మరియు నాలుగు తరగతులు 2024-2025, 2025-2026 సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల లో చదివి ఉండాలని అదేవిధంగా వార్షిక ఆదాయము లక్ష రూపాయలు కు మించి ఉండకూడదని పేర్కొన్నా రు. 01-09-2013 సెప్టెంబరు ఒకటి నుండి31-08- 2017 మధ్య జన్మించి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా బిసి, ఓసి, బి సి-సి కేటగిరీలకు చెందిన విద్యార్థులు 01-09-2015 నుండి31-08- 2017 మధ్య జన్మించి ఉండాలని ప్రిన్సిపాల్ రజనీకుమారి చెప్పారు.విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్షరూపాయలు మించకూడదని తెలిపారు. ఐదవ తరగతికి సంబంధించి ఎస్ సి లకు 70 సీట్ లు, ఎస్ టి లకు 5, బీసి 4, ఓ సి 1,అదే విధంగా ఇంటర్మీ డియట్ లో ఎస్ సి లకు 70, ఎస్ టి లకు 5, బీసీలకు నాలుగు, ఓసీలకు1 సీటును కేటాయించడం జరిగిందన్నారు.అలాగే ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగులు సీట్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశమును విద్యార్థులు వినియోగించుకోవాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి కోరారు.

## ఆరామ ద్రావిడ సంఘ అభివృద్ధికి మరింత కృషి చేయాలి

– కేంద్ర కార్యదర్శి జోష్యుల శివప్రసాద్ వెల్లడి – విశాఖ ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు వివిఎస్ఎల్ఎన్ శర్మ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం ఆరామ ద్రావిడ సంఘం అభివృద్ధికి సభ్యు లు మరింత కృషి చేయాలని ఆరామ ద్రావిడ సంఘ కేంద్ర కార్యదర్శి జోష్యుల శివప్రసాద్ అన్నారు.విశాఖపట్నం ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహాశర్మ అధ్యక్షతన సంఘ జాయింట్ సెక్రటరీ భాస్కర భట్ల సత్యప్రసాద్ స్వగృహంలో నిర్వహించిన ఆరామ ద్రావిడ సంఘ సమావేశంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర కార్యదర్శి జోష్యుల శివప్రసాద్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు.ఈసందర్భంగా కేంద్ర శాఖ ఇచ్చిన నియామక పత్రాలుతో పాటు విశాఖపట్నం శాఖ అధ్య క్షులు వేమకోటి సుబ్బలక్ష్మీనరసిం హాశర్మ అందజేసిన సంఘ నిధి హుండీలను అందజేశారు.

అనంతరం జరిగిన సమావేశంలో సంఘ కేంద్ర కార్యదర్శి జోష్యుల శివప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం ఆరామ ద్రావిడ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.విశాఖ పట్నం ఆరామ ద్రావిడ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని కేంద్ర కార్యదర్శి జోష్యుల శివప్రసాద్ స్పష్టం చేశారు. విశాఖ పట్నం ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు వేమకోటి సుబ్బలక్ష్మీ నరసింహాశర్మ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుంద న్నారు.అదే విధంగా సభ్యుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నామని పేర్కొన్నారు. సంఘ సమా వేశంలో దార్లపూడి సత్యప్రసాద్ సంఘ అభివృద్ధికి సంబంధించి తగు సూచనలు సలహాలను అందజేశారు.భాస్కర భట్ల సత్యప్రసాద్ వందన సమర్ప ణతో సమావేశం ముగిసింది.ఈ సమా వేశంలో సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ పెంట శేషుబాబు, ఎస్పిఎస్ఎన్ మూర్తి, పట్నాల హరిప్రసాద్, పి.రవికుమార్, ఏ.ఆదిత్య, బి.వాసు దేవరావు, ఆర్.రామాచార్యులు, ఎన్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా 2026-27 బడ్జెట్

### కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

**జి.ఎం.వలస, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం భవిష్యత్తు దృష్టిని కేంద్రంగా చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026.... 27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ను ప్రవేశపెట్టారని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు బుధవారం నాడు స్థానిక విలేకరులతో ఫోన్లో ఆమె మాట్లాడుతూ కోట్లాది ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలనే విజన్ తో ఈ బడ్జెట్ రూపొందించబడిందని ఆమె అన్నారు రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశా నిర్దేశం చేసే విధంగా ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్ ను రూపొందించిందని తెలిపారు వ్యవసాయం పారిశ్రామిక రంగం తాగునీరు సాగునీరు విద్యా వైద్యం పర్యాటకం పంచాయతీరాజ్ మహిళా సంక్షేమ వంటి కీలక రంగాలకు బలోపేతం చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభివృద్ధికి ఇది ఎంతో లాభదాయకమని జగదీశ్వరి తెలిపారు గత ప్రభుత్వం అప్పులతో నెట్టిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న నారా చంద్రబాబు నాయుడు అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా



లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు సాగునీటి ప్రాజెక్టులు పేదల గృహ కళ నెరవేర్చే కార్యక్రమాలకు గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం మరింత మెరుగైన ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు గిరిజన సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు కురుపాం నియోజకవర్గం గిరిజనులు తరపున కృతజ్ఞతలు తెలియపారు

## ఆసుపత్రి వ్యర్థాలను ప్రతిరోజూ తరలించాలి

### – వెటర్నరీ ఆసుపత్రులూ నిబంధనలను పాటించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం (మేజర్ న్యూస్) :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య సంస్థలు, ఆసుపత్రులన్నీ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాలుష్య నియంత్రణ మండలి మరియు ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణా కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రజారోగ్యానికి భంగం కలగకుండా వీటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్ణీత సమయంలోగా తరలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ప్రతి ఆసుపత్రిలో రెడ్, ఎల్లో, బ్లూ, వైట్ రంగుల కోడింగ్ బ్యాగులను ఉపయోగించి ఇంజక్షన్ సూదులు, పత్తి, గ్లౌవ్స్, శరీర వ్యర్థాలను తప్పనిసరిగా వేరు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న సుమారు 496 ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు పశుసంవర్ధక ఆసుపత్రుల నుంచి కూడా క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. సేకరించిన వ్యర్థాలను 48 గంటల గడువు లోగా తరలించాలని, ఎక్కడా బయట కనిపించకూడదని స్పష్టం చేశారు. ప్రతీరోజూ వ్యర్థాల సేకరణ, అప్‌లోడ్, తరలింపు జరగాల్సిందేనని స్పష్టం చేశారు. అంతేకాక, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాల వివరాలను 'బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యాప్'లో ప్రతిరోజూ తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే నోటీసులు జారీ చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ప్రతీ ఇంటి నుంచీ బయో మెడికల్ వ్యర్థాలను సైతం సేకరించి, సరైన పద్ధతిలో వాటిని తరలించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అలాగే వ్యర్థాలను బయట పడేసే ఆసుపత్రులపై నిఘా పెట్టాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఇఇ సరిత, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎ.పద్మజ, ఇతర వైద్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రైవేటు ఆసుపత్రులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇన్నో వేర్ ల్యాబ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి కోటి రూపాయలు



**అచ్చుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**ఇన్నోవేర్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం రాత్రి అమ్మోనియా గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో మృతి చెందిన బోద్ద అజయ్ కుమార్ కెమిస్ట్రీ 21 సంవత్సరాలు కార్మిక కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ,ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జే పోతురాజు షిఫ్ట్ ఇంచార్జ్ మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శిలు ఆర్ రాము, జి దేముడు నాయుడు అచ్యుత పురం మండల కన్వీనర్ కే సోమినాయుడు డిమాండ్. నిత్యం ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్న ఫ్యాక్టరీ ఆఫ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు ,సేఫ్టీ ఆడిట్ వంటివి చేయకపోవడం వలన నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే ప్రమాదాల నివారణకు పరిశ్రమంలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై తగు చర్యలు తీసుకొని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

## వైఎస్సార్సీపీ గ్రామ కమిటీల నియామకం



**అచ్యుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**వైఎస్సార్సీపీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృ షి చేస్తున్నట్లు ఆ పార్టీ మండల సీనియర్ నాయ కులు కోన లచ్చన్ననాయుడు తెలిపారు. మంగళ వారం చీమలాపల్లి, పూడిమడక గ్రామాల్లో కమి టీల నియామకం చేపట్టి, సభ్యులకు ఉచిత బీమా సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలో ఉన్న సభ్యు లందరికీ ఉచిత బీమా సదుపాయం కల్పిస్తున్నామ న్నారు. గ్రామ కమిటీలు పార్టీ బలోపేతానికి సైని కుల్లా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీల నియామక పత్రాన్ని అందిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు, పూడిమ డక గ్రామ అధ్యక్షుడు వాసుపల్లి శ్రీనివాసరావు, సియ్యాద్రి బుజ్జి, శనివాడ జువ్వల నాయుడు, నగి రెడ్డి నాగేశ్వర్రావు, చోడిపల్లి అప్పారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంపీ సీఎం రమేష్ కు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అచ్యుతాపురం టీడీపీ నాయకులు



**అచ్యుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు అనకాపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. అచ్యుతాపురం మండల టిడిపి అధ్యక్షుడు పీలా తులసీరామ్, దుప్పితూరు పిఎసిఎస్ చైర్మన్ దేశంశెట్టి వెంకటరమణ, ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు సీఎం రమేష్ ను సాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళేందుకు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు.

### రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఖాజీపాలెం విద్యార్థులకు అభినందన



**అచ్యుతపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ఖాజీపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఈ పోటీలు సత్యసాయి జిల్లాలోని ధర్మవరంలో జరిగాయి. జిల్లా నుంచి పాల్గొన్న బి. నవదీప్, కె. హేమశేఖర్, ఎ. లలితకుమార్, ఎం.భానుప్రసాద్ ప్రతిభ చూపించి బంగారు పతకాలు, ధ్రువపత్రాలు పొందారు. ప్రతిభచూపించిన విద్యార్థులు, వ్యాయామోపాధ్యాయుడు దినకరన ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు, సర్పంచి పీలా నర్సింగరావు, మాజీ సర్పంచి పీలా తులసీరామ్, ఎంపీటీసీ సభ్యురాలు పీలా ధనలక్ష్మి అభినందించారు.

## కేజీబీవీ విద్యార్థులకు డార్మిటరీ సదుపాయం

### - విద్యార్థినులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అచ్యుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**యోకోహమా పరిశ్రమసీఎస్ఆర్ నిధులతో స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు రెండు డార్మిటరీలు నిర్మించి వారు నిద్రించేందుకు 120 బంకర్ బెడ్లను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోకోహమా పరిశ్రమ హెచ్ఆర్ రెడ్డి, డీఈఓ జి.అప్పారావు నాయుడు, ఎంఈఓ సీహెచ్. దేవరాయల్ పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎస్.ఉమాదేవి, విద్యార్థినులు పాల్గొ న్నారు.

## నాచు కల్టివేషన్తో ఎంతో మేలు



**అచ్యుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**ముద్రంలో వేసిన నాచుసీడ్ను మంగళవారం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ విజయ పరిశీలించారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, పిల్లలకు పెద్దలకు పోషకాహారాలు కలిగించే నాచు కల్టివేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సముద్రం లో వేసిన నాచు సీడ్ ఏ విధంగా ఉందన్న విష యమై అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎస్.శ్రీనివాసరావు, గ్రామ నాయకులు వంక కృష్ణారావు, ఫిషరీస్ అసిస్టెంట్ శ్రావణి, దేముడు, వీఓఏ శ్రీను పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి



**అచ్చుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్**ఎ:న్నికల ముందు హామీలు గుప్పించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక తిలోదకాలిస్తున్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ పింఛన్ ఇస్తామంటూ నమ్మించి మోసం చేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో సైతం పింఛన్ కు ఎటువంటి కేటాయింపులు ప్రకటించకపోవడం విచారకరం. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసేవారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరిం చడం దారుణం. ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటి వరకు ఒక్క కొత్త పింఛనూ మంజూరు కాలేదు. మహిళలకి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకి నెలకి 1500 ఇస్తానని చెప్పాడు నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇస్తానన్నాడు బాబు అంటే మోసం మోసం అంటే చంద్రబాబు నరేంద్రపురం గ్రామం మల్లవరం పంచాయతీ వైయస్సార్ పార్టీ ఉప అధ్యక్షుడు చందక శ్రీనివాసరావు

## జిల్లా పరిషత్ నుండి ఇంటింటి కులయేలుకు ఎర్రవరం పంచాయతీకి 15 లక్షలు నిధులు



**అచ్చుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**. అచ్చుతాపురం మండలం ఎర్రవరం7 గ్రామపంచాయతీకి జిల్లా పరిషత్ నిధులు నుంచి 5 లక్షల రూపాయలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్రమ్మ మంజూరు చేయడం జరిగింది గత డిసెంబర్ నెలలో 10 లక్షలు నిధులు ఇవ్వడం జరిగింది మొత్తం 15 లక్షలు రూపాయలతో ఎర్రవరం గ్రామపంచాయతీ నీటి కష్టాలు తీరనిన్నాయి ఎర్రవరం గ్రామపంచాయతీ నుండి జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్రమ్మకి ఎర్రవరం గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గ్రామ సర్పంచ్ కు గ్రామస్తులు సర్పంచ్కు ఇంటింటి కులాయిలు పై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని కొళాయిలు ఏర్పాటుకు జిల్లా నిధుల నుంచి నిధులు తీసుకొచ్చే వాటర్ ఇబ్బందులు లేకుండా గ్రామస్తులకు త్రాగునీరు వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చేయడానికి 15 లక్షలు జిల్లా పరిషత్ నిధులు రెండు విడుదలగా తెచ్చారని గ్రామస్తులు సర్పంచ్ని అభినందిస్తున్నారు

## అవంతి కళాశాలలో మత్తు పదార్థాల వినియోగ నియంత్రణ పై అవగాహన సదస్సు




**మాకవరపాలెం, ఫిబ్రవరి18, మేజర్ న్యూస్** :మాకవరపాలెం అవంతి కళాశాలలో యువత మేలుకో అను నినాదంతో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సంయుక్తంగా మత్తు పదార్థాల రవాణా నియంత్రణ, రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సీపట్నం డిప్యూటీ సూపరెండెంట్ అఫ్ పోలీస్, శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతం గంజాయి వంటి మత్తు పదార్దాలు రవాణాకు ముఖద్వారముగా ఉన్నందున, యువత తప్పుదోవ పట్టి చెడు వ్యసనాలకు బానిసై తన బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా ఉండేందుకు ఇటువంటి కార్యాలకార్యకమాలు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం, కాలినడక వ్యక్తి నుంచి కారు నడిపే వ్యక్తి వరకు రోడ్డు భద్రతా నిబంధనలు



పాటించడంద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతీవ్యక్తి శిరస్త్రాణం విధిగా ధరించాలన్నారు. మాకవరపాలెం సబ్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు మాట్లాడుతూ మత్తు పదార్దాలు వినియోగం, రవాణా జరుగుతున్నట్టు పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం ద్వారా నేరాలను నియంత్రించ వచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి మోహన్ రావు మాట్లాడుతూ సమాజం లో పట్టి పీడిస్తున్న సమస్యల లో మత్తు మదార్థాలు వినియోగం, రవాణా, సైబర్ నేరాలకు పాల్పడడం, రహదారి భద్రతా నిబంధనలు విస్మరించడం వంటివి ముఖ్యమైనవని, యువత అవగాహన రాహిత్యంతో నేరాలు కు పాల్పడుతున్నారని పోలీస్ శాఖ సూచలు పాటించడం ద్వారా నియంత్రణ చేయవచ్చని అన్నారు.

## పూడిమడక -1 విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించిన జిల్లా టాస్క్



అచ్చుతాపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్..ప్రభుత్వ వైద్య ఉ ఆరోగ్య సేవలు గ్రామ స్థాయి లో ప్రజలకు అందుతున్న తీరును పరిశీలించుటకు అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ టీం అచ్చుతాపురం మండలం లో గల పూడిమడక 1 విలెజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించినది.

సచివాలయం పరిధి లో గల గర్భిణులు, బాలింతలు మరియు కౌమరదశ బాలిక ల వద్ద కు వెళ్లి, వారికీ హెచ్ బి పరీక్షలు నిర్వహించడం జరిగినది.రికార్డులు, రిపోర్ట్స్, ఆన్లైన్ లో హెచ్ ఏం ఐ ఎస్ , ఆర్ సి హెచ్, ఎన్ సి డి రిపోర్ట్స్ చెక్ చేయడం జరిగిందిడి పి ఏం ఓ డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ఈ హెచ్ఆర్ లో ఓ పి పెంచాలి అని, ఎన్ సి డి సర్వే సకాలం లో చేయమని, ఏ బి హెచ్ఏ ఐ డి పెండింగ్ లు క్లియర్ చేయమని, స్కూల్ మరియు హాస్టల్ విజిట్ లలో బాలికలకు టీనేజ్ ప్రెగ్నెన్సీ, హెల్త్ హైజిన్ పై అవగాహన కల్పించాలని,మాత శిశు సంరక్షణ లక్ష్యం గా ఇండికేటర్స్ శత శాతం వచ్చునట్లు పని చేయాలనీ ఆరోగ్య సిబ్బందికి సూచించేరు... జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ ఏ. రామచంద్ర రావు, డి పి ఓ. కె.జగదీష్, సి హెచ్ ఓ హెచ్ వి ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏ ఎన్ ఏం లు ఆశాలు పాలుగున్నారు

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



**మునగపాక ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గవర్నమెంట్ హాస్పిటల్ లో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ జన్మదినోత్సవశీ సందర్భంగా పేషెంట్స్ కి బ్రేడ్స్ ఫ్రూట్స్ బుధవారం పంపిణీ చేశారు మునగపాక కోపరేటివ్ బ్యాంక్ దగ్గర కేక్ కటింగ్ నిర్వహించారు . ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాలేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్,బొడ్డెడ నాగేశ్వరావు, కర్రి రామకృష్ణ, బద్దం సూర్యనారాయణ, బొడ్డేడ భాస్కరరావు,,దొడ్డి సత్యనారాయణ, వేగి అప్పలనాయుడు, భార్గవాచార్యులు, రంగబాబు,జనసేన నాయకులు సూరిశెట్టి శివ,బిజెపి సీనియర్ నాయకులు సరగడం జగన్ మోహన్ రావు గారు, మల్ల రామ్ జోగి నాయుడు, మల్ల సత్యనారాయణ, కాండ్రేగుల గణేష్ ,మొల్లేటి జగదీష్ , మద్దాల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లంకి గ్రామంలో ఫార్మర్ ఐడీ నమోదు కార్యక్రమం



**గొలంగొండ పిబ్రవరి 18:మేజర్ న్యుస్** :నల్లంకి గ్రామంలో ఫార్మర్ ఐడీ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని గొలుగొండ మండలం వ్యవసాయాధికారి సుధారాణి సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట సంఖ్యతో (యూనిక్ కోడ్) ఫార్మర్ ఐడీని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ఫార్మర్ ఐడీ ద్వారా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు మరియు ఇతర వ్యవసాయ సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అయితే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా ఎటువంటి చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. రైతులు నమోదు సమయంలో సరైన వివరాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## గ్రామీణ యువతకు స్వయం ఉపాధికి చేయూత



**రావికమతం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:** గ్రామీణ నిరుద్యోగులకు స్వయం ఉపాధికి విశాఖ డైరీ సహకారాలు అందిస్తుందని చైర్మన్ ఆనంద్ బాబు తెలిపారు. మండలంలో రావికమతం, కొత్తకోటలో నూతనంగా మంజూరు చేసిన కంటైనర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఉత్పత్తులను గ్రామీణ ప్రాంతాలకు చేరవేసేందుకు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఇంతవరకు 72 మందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఇచ్చామన్నారు. బుధవారం ప్రారంభించిన రెండు సెంటర్లతో కలిపి ఈ సంఖ్య 74 చేరుకొందని వివరించారు. ఎంపిక చేసిన డిస్ట్రిబ్యూటర్లకు నామమాత్రపు డిపాజిట్ తో తమ ఉత్పత్తుల భద్రపరచుకునేందుకు కంటైనర్, దుకాణాలకు చేరవేసేందుకు ఆటో సమకూర్చుతామని చెప్పారు. డిస్ట్రిబ్యూటర్ తమ ఉత్పత్తులను దుకాణాలకు చేరవేయడం ద్వారా ఉపాధి పొందుతారని తెలిపారు. అంతకుముందు ఇక్కడకు చేరుకున్న ఆనంద్ బాబుకు విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ , బిజెపి మండల అధ్యక్షుడు గుటాల చిన్న, స్థానిక సూపర్ సర్పంచ్ గెంజి మోదినాయుడు టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నేతలకు పిలుపునిచ్చారు రావికమతం సూపర్వైజర్ రాంబాబు పాల్గొన్నారు

## చూచుకొండలో ప్రభుత్వ బోరు ఆక్రమణపై ఫిర్యాదు



**మునగపాక ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:** మండలంలో చూచుకొండ గ్రామంలో శాంతినగర్ కాలనీలో 2014 సంవత్సరంలో ప్రభుత్వ స్థలంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు హాయంలో ప్రజల త్రాగునీరు ఇబ్బందులు గుర్తించి అక్కడ చేతి బోరును మంజూరు చేసి కాలనీవాసుల కష్టాలు గట్టి ఎక్కించారు, అయితే ఇప్పుడు చేతిబోరును ఆక్రమణకు గురై, అక్కడ పశువుల షెడ్డును నిర్మించి, వీధిలో డ్రైనేజీ కాలువను కూడా కప్పేసి పశువుల వ్యర్థాలతో డ్రైనేజీ కాలువ పూర్తిగా కప్పి వేయడమైనది, దీనిపై మండల తహసిల్దార్, మండల ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు, దీనిపై తగు చర్యలు తీసుకొని ఆక్రమణ తొలగించవలసిందిగా శాంతినగర్ కాలనీవాసులు కోరుతున్నారు

## మునగపాకలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**మునగపాక ఫిబ్రవరి 18**:ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను, జిల్లా క్షయ నివారణ అధికారి డా. స్వప్న బుధవారం సందర్శించారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. పి హెచ్ సి లో వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన వ్యాధిగ్రస్తుల కు చేసిన చికిత్స, ల్యాబ్ పరీక్షలు తప్పనిసరిగా ఆన్లైన్ లో నివేదించవలసినది గా చెప్పారు.మునగపాక గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, పాఠశాలలు సందర్శించి ఈ రోజు నిర్వహించిన “జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం” పర్యవేక్షించి, 1-19 సం.ల పిల్లలు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వవలెనని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, క్షయ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, గూర్చి పాఠశాల విద్యార్థులకు వివరించారు. వ్యాధి లక్షణాలు కనిపించినచో తప్పనిసరిగా కళ్ళె పరీక్ష చేయించుకొని, నిర్ధారణ అయితే పూర్తి చికిత్స ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమములో వైద్యాధికారి డా. ఎన్. విమలగిరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.దేవకాంత, సూపర్వైజర్ ఎం. నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## మండల పరిషత్ స్థల ఆక్రమణదారులుకు నోటీసులు



**రావికమతం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:** రావికమతం మండల పరిషత్ స్థలము ఆక్రమించుకొన్న దుకాణదారులు 15 రోజుల్లో గా స్వచ్ఛందంగా తొలగించాలని బుధవారం జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులో పేర్కొన్న కాలం లోగా స్వచ్ఛందంగా తొలగి పోనియెడల అధికారికంగా దుకాణాలను తొలగిస్తామని హెచ్చరించారు. దీనిపై అభ్యంతరాలు ఉన్నయెడల లిఖితపూర్వకంగా కార్యాలయానికి అందజేయాలని నోటీసులో పేర్కొన్నారు 15 మంది ఆక్రమణ దారులుకు నోటీసులు ఇవ్వగా మరి కొంత మంది ఆక్రమణదారులు గుర్తించారు. వీరికి రెండు రోజుల్లో నోటీసులు ఇస్తామని తెలిపారు. కోట్లాది రూపాయల విలువైన మండల పరిషత్ స్థలం ఆక్రమించుకొని దర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నప్పటికీ మండల పరిషత్ అధికారులు పట్టించుకోలేదని జిల్లా కలెక్టర్కు పిజిఆర్ఎస్లో రావికాంతం గ్రామానికి చెందిన జి వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్ల పరిషత్ సిబ్బంది శ్యాం కుమార్, రాజు మనోజ్ఞ పాల్గొన్నారు.

## రీసర్వే పై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలి



**రావికమతం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:** రీ సర్వేపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని డిప్యూటీ తాసిల్దార్ అప్పలనాయుడు కోరారు బుధవారం మండలంలో గొంప మేడివాడ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో విడత రి సర్వేలో భాగంగా గొంప, మేడివాడలో తమ సిబ్బంది భూములను సర్వే చేసిన విషయం తెలిసిందే అన్నారు. ఈ వివరాలను సచివాలయంలో అందుబాటులో ఉంచామని, వ్యక్తిగతంగా కూడా తెలియపరచమని వివరించారు. ఈ సర్వేలో పేర్కొన్న విస్తీర్ణం, ఆధార్ నెంబర్, తదితర తప్పులు దొర్లిని ఎడల తమకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## గంగాదేవి పేటలో సిమెంట్ రోడ్డుకు భూమి పూజ - కాండ్రేగుల గాంధీ



**మునగపాక ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్** :మండలం లో మూలపేట పంచాయతీలో స్థానిక కూటమిశాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో ఎన్ ఆర్ జి ఎస్ మ్యాచింగ్ గ్రాంట్ క్రింద 19,7000 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారుఅందులో భాగంగా గంగాదేవి పేట గ్రామానికి 5,20000? లక్షల రూపాయలు మంజూరు చేయగా బుధవారం కూటమి నాయకులు మూలపేట పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు కాండ్రేగుల గాంధీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రారంభోత్సవ కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ ఎం ఎం గులాం , ఇంజనీర్ అసిస్టెంట్ శ్వేత మరియు కూటమి నాయకులు కాండ్రేగుల నరసింహనాయుడు, కాండ్రేగుల నాగేంద్ర కోలుసు వెంకట అప్పారావు, వార్డ్ నెంబరు నూకలమ్మ, గంగదేవిపేట కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మై టిడిపి యాప్ పోస్టర్ ఆవిష్కరణ



**అరకులోయ,ఫిబ్రవరి18, మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు సంబంధించిన మై టిడిపి యాప్ ను ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్ను దొర బుధవారం ఆవిష్కరించారు. మండలంలోని మాదల గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అవసరమైన మై టిడిపి యాప్ ను ఆయన ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నాయకుడు ఎస్. దొన్నుదొర మాట్లాడుతూ క్షణాల్లో కూటమి ప్రభుత్వానికి,టిడిపి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు మై టిడిపి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి టిడిపి కుటుంబ సభ్యులు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని అప్ డేట్ తెలుసుకోవచ్చని ఆయన చెప్పారు.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు చేసే ప్రతి కార్యక్రమం ఈ యాప్ లో అప్లోడ్ చేయొచ్చని చెప్పారు. పార్టీ కోసం శ్రమిస్తున్న అందరికీ ఈ యాప్ ఒక వేదిక అవుతుందన్నారు.చైతన్య రథం పేరుతో తెలుగుదేశం పార్టీ రిలీజ్ చేసే ఈ పేపర్ ను చదవొచ్చని దీని ద్వారా పార్టీ చేసే ప్రతి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కార్యకర్తలకు తెలుస్తాయన్నారు.ఈ విషయం మాత్రమే కాకుండా లీడర్ బోర్డ్ అనే టాబ్ ద్వారా కార్యకర్తల పర్ఫామెన్స్ కు పాయింట్లు కూడా పార్టీ ఇస్తుందని చెప్పారు.ఆ పాయింట్లు ద్వారా కార్యకర్తల పనితీరును బట్టి ర్యాంకులను పార్టీ నిర్ణయిస్తుందన్నారు.ఈ యాప్ మీ చేతిలో ఉంటే తెలుగుదేశం పార్టీ సర్వ సమాచారం చేతిలో ఉన్నట్టేనన్నారు.పార్టీ కోసం మీరు చేస్తున్న కృషి అందరికీ తెలిసేలా యాప్ ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ యాప్ మీ చేతిలో ఉంటే తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఫోటోలు,వీడియోలు,పాటలు డౌన్లోడ్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని కూటమి ప్రభుత్వం,పార్టీ చేపట్టి వివిధ కార్యక్రమాలపై మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చని చెప్పారు.తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సమాచారాన్ని మీకు సంబంధించిన సోషల్ మీడియాలో షేర్ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో ప్రతి టిడిపి కార్యకర్త మై టిడిపి ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఎస్.దొన్నుదొర సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు లొకోయి. మహాదేవ్,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేలి. దాసుబాబు,టీడీపీ నాయకులు పాడి.చందు, పాంగి.రాజు,పంచాయతీ పార్టీ అధ్యక్షుడు బోయి.దామోదర్,,నియోజకవర్గం ఎస్ టి సెల్ అధ్యక్షుడు బురిడి.కొములు నాయుడు, మాజీ ఎంపీటీసీలు కిల్లో. కుమార్,వంతల.వెంకట్ రావు, టీడీపీ నాయకులు కిల్లో శ్యామ్,క్లస్టర్ ఇంచార్జి కొర్ర.నాగరాజు,సిరిగాం పంచాయతీ అధ్యక్షులు పూజారి.మాణిక్యం,కిల్లో బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ కొర్ర శేఖర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24న అరకులోయలో హిందూ సమ్మేళనం




**అరకులోయ,ఫిబ్రవరి18, మేజర్ న్యూస్:**అరకులోయ మండల కేంద్రంలో ఈ నెల 24వ తేదీ మంగళవారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి,ఉప మండల కమిటీ కార్యకర్తలు తెలిపారు.స్థానిక శివాలయం ప్రాంగణంలో అరకులోయ ప్రముఖులు, వ్యాపారులు,భక్తులు,గ్రామ పెద్దలు కలిసి హిందూ సమ్మేళనం గోడ పత్రికలు,కరపత్రలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి, మండల కమిటీ కార్యకర్తలు విలేకరులతో మాట్లాడుతూ అరకులోయలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నామన్నారు. హిందూ సమ్మేళనాన్ని పురస్కరించుకొని ప్రాంత శారీరక్ ప్రముఖ చంద్రశేఖర్, స్వామి శ్రీ రాధా మనోహరదాస్ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారని వారు తెలిపారు.సమ్మేళనం సందర్భంగా కోలాటం, భజనలు,థింసా,గుమ్మలాట వంటి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని,ఈ మేరకు హిందూ భక్తులు కుటుంబ సమేతంగా సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.హిందూ సమ్మేళన కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని అభ్యర్థిస్తూ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర,స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ హిందూ సమ్మేళనం కరపత్రాలను అందజేశామన్నారు. సమాచార నిమిత్తం స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గోపాల రామును కలిసి హిందూ సమ్మేళనం నిర్వహణకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరినట్టు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి,ఉప మండల కమిటీ కార్యకర్తలు తెలిపారు.

## ఇద్దరు మావోయిస్టు సభ్యులు లొంగుబాటు




**అల్లూరి సీతారామరాజు జిల్లా . మేజర్ న్యూస్.**పాడేరు ఫిబ్రవరి 19:

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఎదుట ఇద్దరు మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.ఈ సందర్భంగా ఎస్పి పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కాగర్ లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పోలీసుల హెచ్చరికల నేపథ్యంలో స్వచ్ఛందంగా మావోయిస్టు దళ సభ్యులు లొంగిపోతున్నారని అన్నారు.ఏజెన్సీ వ్యాప్తంగా ఆంధ్ర ఒరిస్సా, చతిస్గడ్ సరిహద్దు ప్రాంతాలలో ఆపరేషన్ కాగర్ కూంబింగ్ నిరంతరం కొనసాగుతుందని అన్నారు.ఆంధ్ర పోలీసుల ఆధ్వర్యంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తున్నారని నమ్మకంతో ఇతర రాష్ట్రాల నుండి మావోయిస్టు సభ్యులు ఆంధ్ర పోలీసుల వద్ద లొంగిపోతున్నారని తెలిపారు.మావోయిస్టులు స్వచ్ఛందంగా ఆయుధాలను వీడి లొంగిపోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**-మండలంలోని కించుమండ పంచాయతీ శుక్ర పుట్టు గ్రామంలో స్థానిక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎస్తేరు రాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల అనేక అనర్థాలు తలెత్తుతాయని, చెత్త విరుద్ధంగా బాల్యవివాహాలు చేస్తే అటువంటి వారిపై చర్యలు తప్పదని ఆమె హెచ్చరించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో బీఈడీ కళాశాల

## టిడిపి నేత దొన్నుదొర వెల్లడి



**అరకులోయ,ఫిబ్రవరి18, మేజర్ న్యూస్:**అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీఈడీ కళాశాల మంజూరు చేయనున్నట్టు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్ను దొర వెల్లడించారు.గిరిజన దంపతులు గుజ్జెల.మాణిక్యం,రత్నంకు చెందిన నూతన జిఎంఆర్ ఫర్నిచర్ దుకాణంను ఆయన పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర విలేకరులతో మాట్లాడుతూ గిరిజన విద్యాభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి బీఈడీ కళాశాల మంజూరు చేసేందుకు అంగీకరించారన్నారు.గిరిజన విద్యకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి బీఈడీ కళాశాల మంజూరు చేసి విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు బీఈడీ కళాశాల ఉపయోగపడుతుందని సీఎం భావించినట్టు ఆయన చెప్పారు.పాడేరు, అరకులోయ నియోజకవర్గానికి చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు బీఈడీ విద్యాభ్యాసానికి మైదాన ప్రాంతాలకు వ్యయ ప్రయాసలతో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో కళాశాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.ఏజెన్సీలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఎంతో అవసరమని గుర్తించిన ముఖ్యమంత్రి అరకులోయకు నూతన నైపుణ్యాభివృద్ధి కేంద్రం మంజూరు చేస్తామని చెప్పారన్నారు.గిరిజన విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు ప్రత్యేకంగా అరకులోయలో క్రీడా పాఠశాలను నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.క్రీడా పాఠశాలకు సంబంధించిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో అంచనా విలువను రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారన్నారు. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన రణజిల్లెడ జలపాతం వద్ద మినీ రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన చెప్పారు.ఈ జలపాతం వద్ద మినీ రిజర్వాయర్ నిర్మాణం చేపడితే గిరిజన రైతుల వందలాది ఎకరాల పట్టా భూములకు సాగునీరు అందడమే కాకుండా, పెదలబుడు,చినలబుడు, పద్మాపురం పంచాయతీలకు చెందిన గిరిజనులకు తాగునీరు పుష్కలంగా అందుతుందన్న విషయాన్ని ముఖ్యమంత్రికి వివరించినట్టు ఆయన చెప్పారు.మినీ రిజర్వాయర్ నిర్మాణ అంశాన్ని పరిశీలిస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. స్థానిక ట్రైబల్ కాటేజీ నుంచి ఐఓసీ పెట్రోల్ బంకు,జిల్లా పరిషత్ అతిథి గృహం మీదుగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వరకు సిమెంట్ కాంక్రీట్ రోడ్డు(సీసీ రోడ్డు) నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కు ఆదేశించినట్టు ఆయన చెప్పారు.ప్రస్తుత రహదారి అస్తవ్యస్తంగా తయారై వాహనాల రాకపోకలకు అనువుగా లేదన్నారు.ఈ మార్గంలో రాజకీయ నాయకులు,ప్రభుత్వ అధికారులు,విద్యార్థులు, వ్యాపారులు రాకపోకలు సాగిస్తున్నారని,ఈ రహదారి గుండా ప్రయాణం నరకంగా ఉండడంతో గత కొంతకాలము నుంచి అనేకమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా సిసి రోడ్డు నిర్మాణం ఎంతో అవసరమని గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించినట్టు ఎస్.దొన్నుదొర తెలిపారు. అరకులోయ మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న అన్న క్యాంటీన్,అగ్నిమాపక దళ కేంద్రం నిర్మాణ పనులను త్వరలో పరిశీలిస్తామని ఆయన చెప్పారు.విలేకరుల సమావేశంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొములు నాయుడు,నాగరాజు,వెంకట్, కుమార్,పాడి.చందు,గిరిజన న్యాయవాది,జనసేన పార్టీ యువ నాయకుడు సుంకరి. ఆనంద్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురవీధుల్లో నంది వాహనంపై పార్వతీ పరమేశ్వరులు

**- లక్షకు పైన భక్తులు పాల్గొన్నారు - చక్కర పేద స్నానాలకు భక్తులు పోటెత్తారు**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా ప్రముఖ పుణ్యక్షేత్రము శ్రీముఖలింగేశ్వర స్వామికి చక్ర తీర్థ స్నానాలు అంగరంగ వైభముగా జరిగాయి. మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు రోజున ఎల్ ఎన్ పేట మండలం మిరియాలపల్లి వద్ద వంశధార నదిలో శ్రీముఖలింగేశ్వరుడికి చక్ర తీర్థ స్నానాలు వైభవముగా నిర్వహించారు. జిల్లాతో పాటు విశాఖపట్నం విజయనగరం ఒరిస్సా,తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. 11:45 నిమిషములకు పార్వతీ పరమేశ్వరులు ఉత్సవమూర్తులను దక్షిణ ద్వారం నుంచి పురోహితుల సంఘం అధ్యక్షులు ఎస్ వి చలం, జనార్దన్ రావు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు నడుమ బయటకు తీసుకువచ్చారు. ముందుగా మొదట సారిగా కొబ్బరికాయను ఆర్డీవో సాయి ప్రత్యూష కొట్టిన అనంతరం హారతులు ఇచ్చారు. అనంతరం నంది వాహనంపై పార్వతీ పరమేశ్వరులను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది వాహనంపై స్వామివారి ఊరేగింపు ప్రారంభించారు. పార్వతీ పరమేశ్వరులు మిరియాపల్లి రేవకు చేరుకోగా వేదమంత్రాల నడుమ ఉత్సవమూర్తులకు చక్ర తీర్థ స్నానాలు చేయించారు. ఆనవాయితీ ప్రకారం మిరియా పల్లెలో లుకులాపు వంశానికి చెందిన నాయుడు కుటుంబ సభ్యులు శ్రీముఖలింగేశ్వరుడి ఉత్సవ మూర్తులకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మళ్లీ ఊరేగింపుగా స్వామివారిని శ్రీముఖలింగం లోని గర్భగుడికి తీసుకువెల్లి పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వెబ్ కాస్టింగ్ ద్వారా చక్ర తీర్థ స్నాన ఘట్టాన్ని పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యము లేకుండా సమగ్ర భద్రతతో ఏర్పాటు చేశారు. పోలీస్ కమాండింగ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎస్పీ మహేశ్వర్ రెడ్డి నిరంతరము పర్యవేక్షణ చేశారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ కార్యక్రమము సక్సెస్ అయిందని అన్నారు. ఉత్సవ విగ్రహాల రాకపోకలు, భక్తులు రద్దీ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు అప్రమత్తతపై దిశ నిర్దేశాలు చేరవేసేవారు. సీసీ కెమెరాలు,, డ్రోన్ పర్యవేక్షణ, భారీ కే ట్లతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ చైర్మన్ శివప్రసాద్ పాడి, ఈవో టి ఏడుకొండలు స్థానిక సర్పంచ్ తమన్న గారి సతీషు, మార్కెట్ కమిటీ చైర్మన్ తత్ర బలరాం, డి.ఎస్.పి లక్ష్మణరావు,,1400 పోలీసులతో బందోబస్తు, సీఐ శ్రీనివాసరావు,ఎమ్మార్వో జే రామారావు, ఎంపీడీవో బి చిన్నమ్మడు,, డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో తాడేల శ్రీకాంత్, జలుమూరు, అచ్యుతాపురం, సైరిగాశీ వైద్యాధికారులు గొలువి సుజాత,,పూజారి సుజాత, పొన్నాన గురునాథరావు ఆరు టీములుగా ఏర్పడి తమ వైద్య సేవ నిర్వహించారు. ఈ విషయంలో స్థానిక అశోక్ బాబు, కంచిలి ఎస్సై పారినాయుడు, తదితరు సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమాలపై వాల్ పోస్టర్లు ఆవిష్కరణ




**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** వాహనదారులు , ప్రయాణికులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడానికి స్థానిక ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జైపూర్ జంక్షన్, పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం, మన కేంద్రం మూడు రోడ్ల జంక్షన్ వద్ద, కిం చూమండ, అరకు వరకు సంత గ్రామంలో వాల్ పోస్టర్లను గోడల్లో అంటించి అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వాన్నిబంధనాలకు అనుగుణంగా వాహనదారులు కచ్చితంగా భద్రత నియమాలను పాటించాలని లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖ పరమైన చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంస్థల సానుకూల ప్రతిఛాయిని నిర్మించడంలో సోషల్ మీడియా కీలకం

**: పోస్టుమాస్టర్ జనరల్ వి.ఎస్. జయశంకర్**



**విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** డిజిటల్ కమ్యూనికేషన్ యుగంలో సోషల్ మీడియా సంస్థల సానుకూల ప్రతిఛాయిని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశాఖపట్నం ప్రాంత పోస్టుమాస్టర్ జనరల్ వి.ఎస్. జయశంకర్ అన్నారు. విశాఖపట్నంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ మీడియా వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమకాలీన డిజిటల్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను పోస్టల్ అధికారులకు అందించడం, ప్రజలతో విభాగం అనుసంధానాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా, సృజనాత్మకంగా వినియోగిస్తే ప్రజలలో విశ్వాసం, పారదర్శకత, అనుసంధానం పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌ను సాఫ్ట్ స్కిల్స్ నిపుణుడు మరియు డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ నిర్వహించారు. ప్రభుత్వ విభాగాలు తమ సేవలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలంటే కథనం (స్టోరీటెల్లింగ్), విజువల్ కంటెంట్, విలువల ఆధారిత సందేశాల వినియోగం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. ప్రామాణికత, స్థిరత్వం, సానుకూల దృక్పథం బలమైన డిజిటల్ ప్రతిభకు మూలస్థంభాలుగా ఉంటాయని ఆయన సూచించారు. చల్లా సుష్మిత వివిధ సోషల్ మీడియా వేదికలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికల ప్రత్యేకతలు, ప్రేక్షకుల అనుసంధాన విధానాలు, కంటెంట్ తయారీ, బాధ్యతాయుత పోస్టింగ్, డిజిటల్ మర్యాదలు, ప్రజా అభిప్రాయాల నిర్వహణపై ఆమె ప్రాయోగిక మార్గదర్శకాలు అందించారు. అసిస్టెంట్ డైరెక్టర్లు కె.వి.డి. సాగర్, ఆర్. నవీన్ కుమార్ తమ ప్రసంగాలలో సోషల్ మీడియా కార్యకలాపాలు శాఖ లక్ష్యాలు, విలువలతో అనుసంధానంగా ఉండాలన్నారు. ఉద్యోగులు డిజిటల్ వేదికల్లో చురుకుగా పాల్గొనాలని, అదే సమయంలో వృత్తిపరమైన నైతిక ప్రమాణాలను పాటించాలని వారు సూచించారు. సోషల్ మీడియా వింగ్ ఇన్‌చార్జ్ ఎం. గెర్షోమ్ ఇతర అధికారులు విభాగం చేపడుతున్న డిజిటల్ కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై వివరాలు అందించారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ ద్వారా శాఖ మరియు ప్రజల మధ్య దూరాన్ని తగ్గించవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రాంతవ్యాప్తంగా పోస్టల్ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వర్క్‌షాప్ చర్చలు, ప్రాయోగిక ప్రదర్శనలతో సమర్థవంతంగా సాగింది. ఈ శిక్షణతో పోస్టల్ శాఖకు సానుకూల డిజిటల్ గుర్తింపును నిర్మించడంలో తాము భాగస్వాములవుతామని పాల్గొన్నారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# విద్యార్ధులకు గీతం ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమం




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ద్వారా బయోటెక్నాలజీ విభాగం విద్యను అభ్యసిస్తున్న గీతం జాతీయ సేవా పథకం (ఎనఎసఎస్)యూనిట్-6 వలంటీర్ల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆనందపురం, గంభీరం, కల్లివానిపాలెం మండల పరిషత్ ప్రధాన పాఠశాలలో "ఆరోగ్యం మరియు పరిశుభ్రత అవగాహన"పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ శరత్‌బాబు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.గోపీనాథ్ ఆధ్వర్యంలో ఎనఎసఎస్ వలంటీర్లు పాల్గొని పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, సమాజ సంక్షేమం, టెక్నాలజీ గురించి వివరిస్తూ వివిధ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహనతో పాటు డిజిటల్ టెక్నాలజిల గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు లక్కోజి కొండాజీ, పాఠశాల ఉపాధ్యాయరాలు లోకిరెడ్డి అరుణ్‌కుమారి, ఎమ్పిటిసి సభ్యురాలు అప్పయ్యమ్మ గీతం ఎనఎసఎస్ వలంటీర్లను అభినందించారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ శరత్‌బాబు మాట్లాడుతూ ఎనఎసఎస్ ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పోషకాహార ప్రాధాన్యత వంటి అంశాలపై సహితం పాఠశాల విద్యార్థులకు ఎనఎసఎస్ వలంటీర్లు అవగాహన కల్పించాలని సూచించారు.

# విజయవాడకు నైట్ రైడర్ సర్వీస్ ప్రారంభం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) విశాఖపట్నం డిపో ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం మరింత మెరుగైన సేవలను అందించే ఉద్దేశ్యంతో లివిశాఖపట్నం నుండి విజయవాడకులి కొత్త లిలినైట్ రైడర్ సర్వీస్‌ను ప్రారంభించినట్లు సంతోషంగా తెలియజేస్తున్నాము. ఈ సర్వీస్ ప్రతిరోజూ రాత్రి 9:30 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది. ఈ సర్వీస్ ద్వారా రాత్రి సమయంలో స్లీపర్ లో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యం, భద్రత మరియు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులో ఉంటుంది. అదనంగా, విశాఖపట్నం డిపో నుండి నడిచే ఏసీ బస్సుల టైమింగ్స్ లో మార్పులు చేయబడ్డాయి. కొత్త టైమింగ్స్ క్రింది విధంగా ఉన్నాయి: ఉదయం 6:00 గంటలకు - ఉదయం 8:00 గంటలకు - ఉదయం 11:00 గంటలకు - మధ్యాహ్నం 12:30 గంటలకు - రాత్రి 21:30 గంటలకులిశ్రీ(స్లీపర్ / నైట్ రైడర్) ప్రధాన లక్షణాలు - ఎయిర్ కండిషన్డ్ సౌకర్యం - సీటర్ మరియు స్లీపర్ సీట్లు - సురక్షితమైన, అనుభవజ్ఞులైన డ్రైవర్లు - ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం ప్రయాణికులు ఈ కొత్త సర్వీస్ మరియు మార్చబడిన ఏసీ బస్సు టైమింగ్స్‌ను వినియోగించుకుని, సౌకర్యవంతంగా ప్రయాణించాలని కోరుతున్నాము. టికెట్లు ఆన్‌లైన్‌లో లేదా విశాఖపట్నం ఆర్టీసీ బస్ స్టేషన్‌లో బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.

## కొండుపాలెంలో ప్రశాంతంగా రీసర్వే గ్రామ సభ




**- 14 అర్జీలను స్వీకరించిన రెవెన్యూ అధికారులు - పరిష్కరించిన తరువాతే అర్ఓఅర్ ప్రకటన**

**అనకాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండుపాలెం గ్రామంలోని రామాలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గ్రామ కూటమి నాయకుల ఆధ్వర్యంలో రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల రీ సర్వే డీటీ చంద్ర శేఖర్, వీఆర్వో దుర్గా, వీఆర్ఏ అప్పలరాజు హాజరై గ్రామ రైతుల వద్ద నుంచి భూముల రీ సర్వేను ఉద్దేశించి కలిగిన అవాంతరాలు, పేర్లు, విస్తీర్ణం తదితర దోషాలు కలవి 14 ఫిర్యాదులను నేరుగా రైతుల నుంచి స్వీకరించారు. అనంతరం రీ సర్వే డీటీ చంద్ర శేఖర్ మాట్లాడుతూ గ్రామ సభలో వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించి ఫైనల్ ఆర్ ఓ ఆర్ ను సిద్ధం చేస్తామని, గ్రామ సభకు హాజరు కాని రైతులకు ఏమైనా భూముల రీ సర్వే సమస్యలుంటే ఫిర్యాదు చేయవచ్చనని తెలిపారు. రీ సర్వే డీటీ లేదా వీఆర్వో దుర్గా లేదా నేరుగా తహశీల్దార్ ఆనందరావుకు కైనా సరే లిఖితపూర్వకంగా తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అనంతరం గ్రామ నాయకులు దుల్లా జగన్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సాగులో ఉండి, సరియైన రికార్డులు ఉన్నప్పటికీ రీ సర్వేలో ఉద్దేశ్యపూర్వకంగా వేరొకరికి ఆన్ లైన్ చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమం కేవలం రెవెన్యూ సిబ్బంది అలసత్వం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తోందని, ఉన్నతాధికారులు దిగువ సిబ్బంది చేసే పనులను పర్యవేక్షించాలని, తప్పులు లేకుండా రైతన్నలకు రికార్డు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్, ఎల్ఎస్ఈల్లో శ్రీకాకుళం యువకుడికి చోటు

**– ప్రపంచ స్థాయి వర్సిటీల నుంచి అరుదైన ఆహ్వానం..**

**– 'అభి చంద్ర కార్తీక్' అరుదైన ఘనత**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** జిల్లా యువత మేధస్సు ప్రపంచ స్థాయిలో మరోసారి మెరిసింది. ప్రతిష్ఠాత్మకమైన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో పాటు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఒకేసారి ప్రవేశం సాధించి, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త (డిసిహెచ్ఎస్) నూర్తి కళ్యాణ్ బాబు కుమారుడు అభి చంద్ర కార్తీక్ నూర్తి చరిత్ర సృష్టించారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలో 'ఎంఫిల్ డెవలప్‌మెంట్ స్టడీస్ (ఎకనామిక్స్)' చదివేందుకు ఆయనకు అవకాశం లభించింది. మన జిల్లా నుంచి కింగ్స్ కాలేజ్ లండన్, ఎల్ఎస్ఈ, ఆక్స్‌ఫర్డ్ వంటి మూడు అత్యున్నత విశ్వవిద్యాలయాలకు ఎంపికైన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు నెలకొల్పారు. ప్రతిభకు నిలువుటద్దం. స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన అభి, చిన్నప్పటి నుంచే చదువులో చురుగ్గా ఉండేవారు. నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ స్కాలర్‌గా తన మేధస్సును నిరూపించుకున్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో ఫిలాసఫీ, పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ విభాగంలో ఫస్ట్ క్లాస్‌లో పట్టా పొందారు. అనంతర కాలంలో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, కింగ్స్ కాలేజ్ లండన్ సంయుక్తంగా నిర్వహించిన 'ఎంగెల్స్‌బర్గ్ అప్లైడ్ హిస్టరీ ఫెలోషిప్' కు కూడా ఆయన ఎంపికయ్యారు. రాజకీయ విశ్లేషణలోనూ అనుభవం. విద్యతో పాటు సామాజిక అంశాల్లో తనదైన ముద్ర వేసిన అభి చంద్ర కార్తీక్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు వద్ద 'పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్' ఇంటర్న్‌గా కూడా పనిచేశారు. జిల్లాకు చెందిన యువకుడు సాధించిన ఈ అంతర్జాతీయ విజయంపై జిల్లావ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**– ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపద సమయంలో అండగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చిలకపాలెం గ్రామానికి చెందిన చిలక కరుణాదు కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2 లక్షల ఆర్థిక సాయం బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి విభాగం ద్వారా వైద్య చికిత్స సహాయ నిమిత్తం ఈ చెక్కును పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్య ఖర్చులకు ఆర్థిక స్తోమత లేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వేలాదిమంది పేదలకు ఈ రిలీఫ్ ఫండ్ ద్వారా కోట్లాది రూపాయలను అందించడం జరిగిందన్నారు. దీని ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. కష్ట సమయంలో ఆర్థిక సహాయం అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ రిలీఫ్ ఫండ్ అందుకున్న కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పురుషోత్తపురంలో చక్ర తీర్థ స్నానాలు



**సరుబుజ్జిలి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో వంశధార నదీ తీరాన వెలసి ఉన్న శ్రీ ఉమాకామేశ్వరస్వామి చక్ర తీర్థ స్నానాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను మేళతాళాల మధ్య తిరువీధి నిర్వహించి వంశధార నదిలో చక్ర తీర్థ స్నానాలు ఆలయ అర్చకులు గంగవరపు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో తెలిపారు. స్వామివారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, పుష్పాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రతి ఏడాది ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ చక్ర తీర్థ స్నానాలు ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ చక్ర తీర్థ స్నానాలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామివారికి తిరువీధి నిర్వహించారు.

# కిడ్నీ బాధితుడుకు 1 లక్ష 40వేలు రూపాయలు ఆర్థిక సాయం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ గ్రామానికి చెందిన తామాడ ప్రసాద్ బాబు కు రెండు కిడ్నీలు పాడై మంచానపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న పాత పోలీస్ స్టేషన్ వీధి సభ్యులు నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలని తపనతో వీధి సభ్యులు, స్నేహితులంతా కలిసి రూ.లక్ష 40 వేల రూపాయలు సేకరించి అందజేశారు. పలు గ్రామాల్లో తిరిగి కొంత నగదు సేకరించి అలాగే వీధిలో కొంత నగదు సేకరించి మొత్తం నగదును రూ. 1లక్ష 40 వేల రూపాయలు కిడ్నీ బాధితుడు ప్రసాద్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, సుగ్గు చిన్నమ్మి, పనపాన వెంకటరమణ, పైల శంకర్, గిన్ని నందికేశ్వరరావు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ఎల్లమ్మ తల్లి గుడి పునఃప్రతిష్ట మహోత్సవం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలో మర్రిపాడు గ్రామపంచాయతీ ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కలపవల్లి అమ్మలగన్న అమ్మ ఆదిపరాశక్తి నమ్మిన భక్తుల పాలిట నిలిచే తల్లి ఎల్లమ్మ తల్లి గుడి పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేద పండితుల మంత్రాలతో,మేళతాళాలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం మహిళలతో వైభవంగా నిర్వహించారు.అలాగే భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఎల్లమ్మ తల్లి పున ప్రతిష్ట కార్యక్రమం మర్రిపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు సంతబొమ్మాళి మండల మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ ఆధ్వర్యంలో అట్టహాసం గా జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిపాడు, చిన్న మర్రిపాడు, సెలగపేట గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి వార్షికోత్సవంలో సిరిపురం



**కొత్తూరు, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మదనాపురం పంచాయితీ వెంకటాపురం అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం లో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. వెంకటాపురం గ్రామస్తులు ఆహ్వానం మేరకు సిరిపురం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఐక్యత తో ఉంటూ హిందూ సాంప్రదాయ సనాతన ధర్మం పాటిస్తేభవిష్యత్ భవితరాల మన సాంప్రదాయాలను మన వారసులు పాటించే విధంగా కృషి చేయాలనీ గ్రామస్తులకు కోరారు.గ్రామం దేవాలయం ఉంటే బాగుంటుందని గ్రామస్తులు కోరగా, తప్పకుండా దేవాలయం ఏర్పాటుకు కృషి తన వంతు చేస్తానని సిరిపురం తేజేశ్వరరావు హామీ ఇచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన సిరిపురం కు వెంకటాపురం గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి గ్రామం లోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు,ఆర్ యస్ యస్ జిల్లా ప్రచారక్ భాను ప్రకాష్ యస్ యస్ యఫ్ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి హెచ్ నరసింహ మూర్తి,మండల ప్రధాన కార్యదర్శి కొంచాడ ఇల్లం నాయుడు, పాతపట్నం మండలం ప్రధాన కార్యదర్శి బడియాల బాబూరావు,పల్ల అప్పలరాజు , నెల్లి కనకరాజు, గాది రమణ , సన్నిబోయిన అచ్చెయ్య, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని పెద్ద కేదారి గ్రామంలో పాఠశాల విద్యార్థులకు త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపీడీవో పి .నరసింహ ప్రసాద్ అన్నారు.బుధవారం పెద్ద కేదారి పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.బావినీరు వాడడం వల్ల విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని బోరు మంజూరు చేయాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. అంగనవాడి భవనము లేకపోవడంతో అద్దె ఇంట్లో అంగన్వాడి కేంద్రం నిర్వహిస్తున్నామని అంగన్వాడీ భవనం మంజూరు చేయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో బోరు మరమ్మతు గురైందని త్రాగునీరుకి ఇబ్బందులు పడుతున్నామని బోరు మరమ్మతులు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ. ఎం .పద్మనాభరావు, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయురాలు జ్యోతిష్ణ, గ్రామస్తులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల..

**నరసన్నపేట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ బోరిగివలస ఫీడర్ పై చెట్టుకొమ్మలు తొలగింపు ప్రక్రియ నిమిత్తం ఫీడర్ పరిధిలోని నేతాజీ స్ట్రీట్, ఎం ఆర్ ఓ ఆఫీస్ ఏరియా, ప్రభుత్వాసుపత్రి ఏరియా, దేశ వాణి పేట,శివ నగర్ , బోరిగివలస, పోలాకి పెట్రోల్ బంక్ ఏరియాలలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని టెక్కలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఈ.నరసింహ కుమార్ ఒక ప్రకటనలో తెలియచేసినారు.

